




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 09 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 111 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## స్కూలు బస్సు బోల్తా: 40మందికి గాయాలు

చండీఘడ్,జూలై8( అక్షరంన్యూస్)

: స్కూల్ పిల్లలతో వెళ్తున్న బస్సు ఆకస్మాత్తుగా అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 40 మందికి పైగా విద్యార్థులు గాయపడ్డారు. ఈ ప్రమాదం హర్యానాలోని పంచకులలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. అదే సమయంలో ఓ మహిళ కూడా తీవ్రంగా గాయపడింది. గాయపడిన వారందరినీ పింజోర్ ఆసుపత్రి, పంచకుల సెక్టార్ 6 సివిల్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ వారంతా చికిత్స పొందుతున్నారు.

## యుద్ధప్రాతిపదికన స్కిల్

# యూనివర్సిటీ

- అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు
- ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు
- విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖలలకు సూచన
- ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, జూలై8** అక్షరంన్యూస్)

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశ మయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు

మిగతా 2వ పేజిలో..

## నీట్ పేపర్ లీక్

# ఎంతమందికి చేరింది

- పేపర్ లీకైనట్లు స్పష్టమవుతున్నందున ఇది తేలాలి
- ఎలా లీక్ అయ్యిందో కూడా తేల్చాలి
- దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఆదేశాలు
- నీట్ లీక్‌పై సుప్రం ధర్మాసనం విచారణ..వాయిదా




**న్యూఢిల్లీ, జూలై8** అక్షరంన్యూస్)

దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎక్కడ ఎలా లీకైందీ, ఎంతమందికి చేరిందన్నది కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉందని

మిగతా 2వ పేజిలో..

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

- పలు నగరాలపై పెద్ద ఎత్తున క్షిపణి దాడులు
- చిన్నపిల్లల ఆసుపత్రిపై బాంబుల దాడి

**కీవ్, జూలై8** : ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులతో విరుచుకుపడుతోంది. కీవ్ సహా ఆ

మిగతా 2వ పేజిలో..

## ప్రధాని మోదీ మూడు రోజుల

# విదేశీ పర్యటన

- 22వ వార్షిక సమ్మిట్‌లో పాల్గొననున్న ప్రధాని
- రష్యా చేరుకున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూలై8** అక్షరంన్యూస్)

ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగా ముందుగా రష్యాలో పర్యటిస్తున్నారు. అక్కడ నిర్వహించే 22వ వార్షిక సమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సమ్మిట్ కు ఇతరు అగ్రదేశాలు కూడా ప్రతినిధ్యం వహిస్తున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ద్వైపాక్షిక సంబంధాలపై

## తెలుగు రాష్ట్రాలకు

# భారీ వర్షసూచన

### తెలంగాణజిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్, జూలై8** అక్షరంన్యూస్)

వర్షాకాలం వచ్చి నెల దాటినా తెలుగు రాష్ట్రాలు ఇప్పటి వరకు సరైన వర్షాలు లేవు. పైగా ఉక్కపోత కొనసాగుతోంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా... భూగర్భజలాలు కూడా పైకి రాలేదు. దీంతో... ఇంకా వేసవికాలం కొనసాగుతూనే ఉందా..? అని అనిపిస్తోంది. హైదరాబాద్‌లో ఇంకా వాటర్ ట్యాంకర్లు తిరుగుతూనే ఉన్నాయి. సరైన వర్షాలు పడి ఉంటే... ఇప్పటికే భూగర్భజలాలు మెండుగా ఉండేవి. కానీ... ఈఏడు ఆ పరిస్థితిలేదు. దీంతో... వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో చల్లటి వాన కబురు చెప్తోంది భారత వాతావరణ శాఖ. తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు వర్షాలు దంచికొడతాయని అంచనా వేస్తోంది. అంతేకాదు... తెలంగాణలో అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ కూడా జారీ చేసింది. ఈ వర్షాలతో అయినా ఉక్కపోత పోయి... వర్షాకాలం వచ్చిందే ఫీలింగ్ వస్తుందేమో చూడాలి. శ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్

మిగతా 2వ పేజిలో..

## పీర్జాదిగూడ నిర్మాణాల కూల్చివేత అక్రమం

- అన్ని అనుమతులు తీసుకున్నాక కూల్చివేస్తారా
- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దురాగతమే ఇది
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, జూలై8 అక్షరంన్యూస్)

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని సర్వే నంబర్ 1లో ఉన్న భారీ నిర్మాణాలను సోమవారం ఉదయం అధికారులు కూల్చివేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీ కాంగ్రెస్ నాయకులు అమ్మిన, మీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్లలో నిర్మించుకుంటున్న ప్రజల ఇండ్లను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఏమి ఆశించి ఈరోజు కూలగొట్టించాడో ఒకసారి విచారణ చేయించండి. ప్రజా పాలనలో ప్రజలకు మద్దతుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా..? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ సుధీర్ రెడ్డి మేడ్చల్ అసెంబ్లీ పరిధిలో చేస్తున్న అరాచకాలపై మీరు ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడుతారు. మీ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు.అని కేటీఆర్ తేల్చిచెప్పారు. అమాయక ప్రజలకు ఈ ప్లాట్లు అమ్మింది

## పీర్జాదిగూడ కూల్చివేతలు దారుణం

- ఇది పేద ప్రజలపై అధికార దాడి
- కెసిఆర్ ఇలా చేసే మట్టి కారిచాడు
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు

**హైదరాబాద్, జూలై8** అక్షరంన్యూస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డబ్బులు దండుకోవటం తప్ప పాలనపై ధ్యాస లేదని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీర్జాదిగూడ పరిధిలోని ప్రియ ఎన్ క్లేవ్‌లో పేదల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిందంటూ ఈటెల తీవ్రంగా స్పందించారు. అన్ని అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్నా కూల్చివేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఇలాంటి నియంతృత్వ పోకడలకు పోయే ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి తెలియకుండానే అధికారులు ఇళ్లు కూల్చివేస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ప్రియ ఎన్ క్లేవ్‌లో ఇళ్లు నిర్మించుకున్న వారంతా చిన్నచిన్న ఉద్యోగులు, చిరువ్యాపారులు, పేదలే అని ఈటెల తెలిపారు. ఒకవేళ ఇవి అక్రమ భూములే అయితే జీహెచ్ఎంసీ అధికారులు గతంలో ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. దీని వెనక రాజకీయకుట్ర దాగి ఉందని ఈటెల ఆరోపించారు. ఇళ్లు నిర్మించుకున్న స్థలం ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన

మిగతా 2వ పేజిలో..

## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో

# మెరుగైన వైద్య సేవలు

- మౌలిక సదుపాయాలపై ఫార్మా కంపెనీలకు బాధ్యతలు
- కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి దామోదర చర్చలు

**హైదరాబాద్, జూలై8**అక్షరంన్యూస్)

ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలకు ఫార్మా కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశం నిర్వహించారు. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల పూర్వ వైభవానికి సామాజిక బాధ్యతగా ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధులను విరివిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ప్రాధాన్యత రంగాలైన పేషెంట్ కేర్, శానిటేషన్, డైట్, బయో ? మెడికల్ వేస్టేజ్, డ్రింకింగ్ వాటర్ సప్లైలతో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి అవసరమైన సిబ్బంది, విద్య, వైద్య రంగాలతో పాటు గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ లాంటి అంశాలలో ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ ఫండ్స్‌ను అందించాలని కోరారు. మంత్రి విజ్ఞప్తి మేరకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల బలోపేతానికి ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ విధులను విడుదల చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. రాష్ట్రంలోని 12 ప్రముఖ ఫార్మా కంపెనీల ప్రతినిధులు ఈ వారంలో ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులను స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ప్రాధాన్యత కలిగిన అంశాలపై టెక్నికల్‌గా నివేదికను సమర్పిస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి

మిగతా 2వ పేజిలో..

# పీర్జాదిగూడ కూల్చివేతలు దారుణం

**మొదటిపేజీ తరువాయి..** రామ్ దాస్ గౌడ్ నుంచే బాధితులంతా కొనుగోలు చేశారని, పోచయ్య అనే కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరకపోవడంతోనే వివాదానికి తెరతీశారని ఆరోపించారు. భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదంటే కేసులు పెట్టి జైళ్లకు పంపాలని చూసిన గత బీఆర్ఎస్ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో గుర్తు చేసుకోవాలన్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ వ్యవస్థలే వారిని హింసించే దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనూ ఇలాంటి పరిస్థితి ఉండేదని, ఇప్పుడూ అలానే కనిపిస్తోందన్నారు. రెండు ప్రభుత్వాలకూ పెద్దగా తేడా ఏం లేదని ఎంపీ ఈటెల అన్నారు. 30, 40సంవత్సరాల కిందట కొనుగోలు చేసిన భూముల విషయంలో ఇప్పుడు రాద్ధాంతం చేయడంపై సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో 300మంది రోడ్డున పడ్డారని రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు ఉన్నా సరే పేదల ఇళ్లు కూల్చిన ఎమ్మార్వో, ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన అధికారులపై కేసులు పెట్టాలని ఎంపీ ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గంజాయి, సారా, మత్తుపదార్థాలు అరికట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం 200మంది పోలీసులతో ఇళ్లు కూల్చివేశారంటూ దుయ్యబట్టారు. కేసీఆర్‌ను ఓడించాలని మాత్రమే ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని చురకలు అంటించారు. కేసీఆర్ లాగానే రేవంత్ రెడ్డికి కూడా కళ్లు నెత్తికి ఎక్కాయని ధ్వజమెత్తారు. ఈ విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురి మంత్రులకు ఫోన్ చేసినా స్పందించ లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్యాయం జరిగిందనే ప్రజలు, ఉద్యమకారులు, మేధావులు కాంగ్రెస్‌ను గెలిపిస్తే వీరు అంతకు మించి చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ దుర్మార్గాలను బీజేపీ నేతలు చూస్తూ ఉరుకోరని, ఇలాంటి చర్యలు పునరావృతం అయితే తగిన గుణపాఠం చెప్తామని ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరించారు

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

**మొదటిపేజీ తరువాయి..** దేశవ్యాప్తంగా పలు నగరాలపై పెద్ద ఎత్తున క్షిపణులు ప్రయోగించింది. ఈ దాడుల్లో 20 మంది వరకు మృతిచెందారు. 50 మందికి పైగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. కీవ్‌లో ఉన్న హాస్పిటల్ ఓఖ్‌మాత్‌డిత్.. ఇది దేశంలోని అతిపెద్ద చిన్నారుల ఆసుపత్రి. దీనిపైనా కూడా రష్యా దాడులు చేసింది. నాలుగు నెలల వ్యవధిలో రాజధానిపై జరిగిన దాడులలో ఇదే అతిపెద్దది. పేలుళ్ల ధాటికి స్థానికంగా ఉన్న భవనాలు దద్దరిల్లాయి. కీవ్ నగరంలో ఏడుగురు మృతిచెందారు. క్రీవిరీహ్ లో 10 మంది మృతిచెందగా, దొనెట్స్క్‌లోని పోక్రోవ్స్క్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అత్యాధునిక కింజాల్ రాకెట్లను రష్యా ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వాయుసేన ఆరోపిస్తోంది. 40కి పైగా క్షిపణులతో తమ దేశంలోని ఐదు నగరాలను మాస్కో లక్ష్యంగా చేసుకున్నదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించాడు. పిల్లల ఆసుపత్రి భవనం పాక్షికంగా ధ్వంసమైందని, శిథాలల కింద చిక్కుకుపోయినవారిని వెలికితీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ వ్యవహారంపై ప్రపంచ దేశాలు మౌనంగా ఉండకూడదన్నారు. రష్యా ఏం చేస్తుందో అందరూ గమనించాలంటూ సోషల్ మీడియా ద్వారా ఆయన విజ్ఞప్తి చేశారు. అయితే, అమెరికాలో నాటో శిఖరాగ్ర సమావేశాల సమయంలో ఈ దాడులు చేసుకోవడం గమనార్హం.

## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు

**మొదటిపేజీ తరువాయి..** దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో రోగులకు అవసరమైన, నాణ్యమైన, మెరుగైన సేవలను అందించేందుకు, మౌలిక సదుపాయాలు, మానవ వనరుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల సూపరిండెంట్లను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

## నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం వైఎస్

**మాజీ ఎంపి కెవిపి ప్రశంసలు**

**అమరావతి, జూలై8 :** ఎదుటి వ్యక్తితో పని చేయించుకోవడంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిలో ఒక ప్రత్యేకత ఉండేదని ఆయన సన్నిహిత మిత్రుడు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ 75వ జయంతి కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీ రామచంద్ర రావు మాట్లాడుతూ... వైఎస్ ఒక్కసారి నమ్మాడంటే.. ఆ నాయకుడికి అండగా నిలబడేవారన్నారు.

ఆ నాడు హైదరాబాద్‌లో పి.జనార్ధన్‌రెడ్డికి, విజయవాడలో వంగవీటి మోహన్‌రంగాలకు వైఎస్ కీలక బాధ్యతలు అప్పగించారని తెలిపారు. అయితే పార్టీలోని చాలా మంది దీనిని వ్యతిరేకించినా.. వైఎస్ఆర్ మాత్రం వారి పక్షానే నిలబడ్డారని గుర్తు చేశారు. వంగవీటి మోహన్ రంగా సైతం అనంతరం కాంగ్రెస్ పార్టీని ఎంతో బలోపేతం చేశారన్నారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడానికి వంగవీటి రంగానే కారణంగా నిలిచారని కేవీపీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## హిమాచల్‌లో వర్షాలకు జనజీవన అస్తవ్యస్థం

**76 రహదారులను మూసివేసిన అధికారులు**

**సిమ్లా, జూలై8 :** హిమాచల్‌ప్రదేశ్‌లో కొన్ని రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలు జనజీవనాన్ని స్తంభింపజేస్తున్నాయి. పలుచోట్ల భారీ వర్షాల నేపథ్యంలో 76 రహదారులను మూసివేశారు. వీటిలో 52 రహదారులు మండీలో ఉండగా.. 13 సిర్‌మౌర్, 6 శిమ్లాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, శిమ్లా, కంగ్రా, చంబా జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ వర్షాల నేపథ్యంలో సోమ, మంగళవారాల్లో పలు ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రాష్ట్రంలో పలు చోట్ల జులై 10, 11 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసిన భారత వాతావరణ శాఖ జులై 13వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గడిచిన 24గంటల్లో శిమ్లాలోని రాంపుర్ బుషార్ 33 మి.మీ.ల వర్షపాతం నమోదు కాగా.. సర్హాన్ జిల్లాలో 11 ఎం.ఎం, వంగ్టూ (కిన్నార్) 8 ఎం.ఎం చొప్పున నమోదైంది.

# యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ

**మొదటిపేజీ తరువాయి..** ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు.

÷ుర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

÷ూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# నీట్ పేపర్ లీక్ ఎంతమందికి చేరింది

**మొదటిపేజీ తరువాయి..** సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం. ఈ సందర్భంగా కేంద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. పేపర్ లీక్ తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసుకున్నారా?లీకేజీతో లబ్దిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు?ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు?వీటికి సమాధానాలు కావాలి. వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు జరగాలని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించిన తర్వాత దీనిపై తీర్పు చెబుతామని వెల్లడించింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక సమర్పించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందన్న విషయాన్ని వెల్లడించాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి సూచించింది. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ విడుదల చేసింది. తాజా పరిణామాలతో అటు కౌన్సెలింగ్‌ను కూడా వాయిదా వేసింది.

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్షసూచన

**మొదటిపేజీ తరువాయి..** తీరం మీదుగా ఉపరిత ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు పడతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. ఏపీలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తున్నారు. అలాగే... రాయలసీమతోపాటు మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని కూడా తెలిపారు. విశాఖ, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో ఒక మోస్తరు వర్షం కరవొచ్చని అంచనా వేస్తున్నారు. వర్షం పడే సమయంలో... గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణ, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి, నంద్యాల, శ్రీసత్యసాయి, అన్నమయ్య, పల్నాడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది వాతావరణ శాఖ. తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు ఐఎండీ ప్రకటించింది. హైదరాబాద్‌లో కూడ కుండపోత వర్షం కురుస్తుందని తెలిపింది. ఐదు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని... వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లాలోకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఇక.. సాయంత్రం 4గంటల తర్వాత హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తుందని అంచనా వేస్తున్నారు. వర్షం కురిసే సమయంలో గాలుల వేగం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే... నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, సంగారెడ్డి, నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో కూడా వర్షాలు కురుస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే పలు చోట్ల వర్షాలు పడుతున్నాయి. అయితే... పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం ప్రభావంతో... మూడు నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు కొనసాగనున్నాయి. మరోవైపు.. కేరళ నుంచి గుజరాత్ తీరం వెంబడి ద్రోణి వస్తరించి ఉంది. దీని కారణంగా... అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయి. దీంతో... దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడతాయని అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు... 11 రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన ఉంది. ఇప్పటికే ఉత్తరాఖండ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. భారీ వర్షాలు, వరదలతో... ఉత్తరాఖండ్ జలవిలయంగా మారింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. కొండచరియలు విరిగి పడి... రహదారులు మూతపడ్డాయి. వర్షాల కారణంగా ఇప్పటికే చార్‌ధామ్ యాత్ర కూడా ఆపేశారు. ఉత్తరాఖండ్‌తోపాటు... యూపీ, బిహార్, అసోంలో కూడా వర్షాలు పడుతున్నాయి. వీటితోపాటు... ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోనూ వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది.

# ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటన

**మొదటిపేజీ తరువాయి..** సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ తరువాత తొలిసారి ఆస్ట్రియా పర్యటన చేపట్టనున్నారు ప్రధాని మోదీ. ఇంధనం, దేశ భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు ఆకర్షణ, ఆరోగ్యం, విద్య, సంస్కృతి, పర్యాటకంతోపాటు ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రెండు దేశాల పరస్పర సహాయ సహకారాలపై దృష్టిపెట్టనున్నారు. గత పదేళ్లలో భారత్, రష్యా మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఇండియా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు పీఎం మోదీ.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ను తన స్నేహితుడిగా అభివర్ణించారు ప్రధాని మోదీ. ఆయనతో భేటీ నేపథ్యంలో ప్రపంచంలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. అలాగే రష్యా - భారత్?లో మరింత అభివృద్ధి జరిగేలా, శక్తివంతమైన భారతీయ సమాజాన్ని నిర్మించేందుకు అవకాశం కల్పించేలా కూడా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక ఆస్ట్రియాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్ డెర్ బెల్లెన్, ఛాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌లను కలిసే అవకాశం ఉంది. ఆస్ట్రియా, భారత్ కు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామి అని తనకు పూర్తి నమ్మకం ఉందని పీఎం మోదీ ధీమా వ్యక్తం చేశారు. అనేక దేశాల భాగస్వామ్యాలను గుర్తించి తమతో ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి అని చెప్పుకొచ్చారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా అనేక కొత్త ఆవిష్కరణలు, సాంకేతికత రంగాలలో అభివృద్ధి చెందేందుకు కలసి లాభదాయకమైన పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి భేటీ కానున్నట్లు తెలుస్తోంది. భారతీయుల వృత్తినైపుణ్యానికి తగిన ప్రధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు ప్రధాని మోదీ

# పీర్జాదిగూడ నిర్మాణాల కూల్చివేత అక్రమం

కాంగ్రెస్ నాయకుడు రాందాస్ గౌడ్, మరో కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పొరేటర్ అమర్ సింగ్ కుటుంబం. ఈ ప్లాట్లను 2008లో నాటి సీఎం రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. గతంలో రెవెన్యూ అధికారులు ఇది పట్టా భూమిగా ఎన్‌వోసీ జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకొని చాలా మంది ప్రజలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు. కానీ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను వేధించి అమాయక ప్రజలు లక్షలు పోసి నిర్మించుకున్న ఇండ్లను ఈ రోజు కూలగొట్టించాడు అని కేటీఆర్ మండిపడ్డారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిప్రియ, సత్యనారాయణ పురం కాలనీ ఎ÷-లాట్ల యజమానుల సమస్యను శాశ్వతంగా తీర్చాలనే లక్ష్యంతో నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం 118 జీవో పరిధిలో చేర్చి ఎ÷-లాట్ ఓనర్స్‌కు మేలు చేయడం జరిగింది. కానీ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం అమాయక ఎ÷-లాట్ ఓనర్స్ ఇండ్లను కూల్చివేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలు ముగింపు పలకడం ఖాయం. భవిష్యత్తులో మా బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఎ÷-లాట్ ఓనర్లను న్యాయం చేయడం జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. మా బీఆర్ఎస్ పార్టీ మేయర్ జక్క వెంకట్ రెడ్డిని, కార్పొరేటర్లను మీరు వేధిస్తున్నారు. మేము ఇలా వేధించాలి అనుకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేది. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు మళ్ళీ వడ్డీతో సహా చెల్లిస్తాం. మా నాయకులను, మా మేయర్‌ను, మా కార్పొరేటర్లను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేసి
# ఎన్నికల్లో ఓట్లు అడుగుతాం

- పత్తిపాక నిర్మాణం కాంగ్రెస్ తోనే సాధ్యం
- రిజర్వాయర్ తో పెద్దపల్లి జిల్లాకు మహర్ధశ..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



పెద్దపల్లి టౌన్ జూలై 08 అక్షరం న్యూస్

ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి పతిపాక రిజర్వాయర్ పూర్తి చేస్తేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని అన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు రిజర్వాయర్ నిర్మాణ దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు ఇందులో భాగంగానే ఎస్సారెస్పీ ఉన్నత అధికారులతో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల స్వప్నం అయిన పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణమే ధ్యేయంగా కార్యాచరణ ముందుకు సాగుతుందన్నారు 7.78 టీఎంసీల కెపాసిటితో నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని దేవికొండ రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ద్వారా గ్రావిటీ కెనాల్ ద్వారా కూడా నీటిని సరఫరా చేసేలా ప్రతిపాదనలు వారం రోజుల్లో తయారు చేయాలని ఎస్సారెస్పీ సీఈ సుధాకర్ రెడ్డి ఈఈ సంతు ప్రకాష్ రావు జెఈ హరీష్ మోతె ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్ తో చర్చించారు రిజర్వాయర్ యొక్క మ్యాప్ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు దీంతో పెద్దపల్లి జిల్లా రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయని పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై పెద్దపల్లి ఎమ్మెల్యే పట్టు వదలని విక్రమార్కుడు వలే పని చేస్తానని జిల్లా రైతులకు మేలు చేయనుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామని తెలిపారు మా సంకల్పం నెరవేరాలని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఉన్నత అధికారులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందజేత



కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 8 అక్షరం న్యూస్:

మండల కేంద్రానికి చెందిన తుండ్ల రమేష్ ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే.రమేష్ ఒక ప్రైవేట్ సంస్థలో వాచ్మెన్ గా పనిచేస్తూ మరణించడంతో వారి కుటుంబానికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. వీరి పరిస్థితిని గమనించిన ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆదివారం మృతుడు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రూ. 2 వేల విలువైన బియ్యం, ఇతర నిత్యావసర సరకులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ...మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. సామాజిక సేవ చేయడం వల్ల అంతులేని ఆత్మ సంతృప్తి మిగులుతుందని, 'మానవ సేవయే మాధవ సేవ' అనే నానుడిని పాటిస్తూ నిజమైన వ్యక్తులుగా జీవించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. పాఠశాలోని పిల్లల్లో కూడా సేవా భావాన్ని పెంపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సామాజిక సేవకులు తూండ్ల అరుణ, అనుముల రమేష్, కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రతి ఇంటిలో చెట్ల మొక్కలను నాటి సంరక్షించాలి

**పట్టణంలో 24 25 వార్డులను సందర్శించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



పెద్దపల్లి టౌన్ జూలై 08 అక్షరం న్యూస్

కాలుష్యం నివారణకు మొక్కలను పెంచటమే మార్గమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు పెద్దపల్లి పట్టణంలోని వార్డు సందర్శనలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి జూనియర్ కాలేజ్ ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు అశోక చక్రవర్తి భవిష్యత్తు గురించి ఆలోచించి మొక్కలు నాటారన్నారు అవే మొక్కలు రోడ్లకు ఇరువైపులా ఉన్నాయన్నారు ఇళ్ళలో కూడా మొక్కలు నాటే బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు గతంలో పందిర్లకు తీగలు మొక్కలు ఉండేవి ఇప్పుడు చూద్దామన్న కనిపించటం లేదన్నారు అనంతరం పెద్దపల్లి పట్టణంలో వార్డు ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందని వార్డుల్లో అవసరం ఉన్నచోట డ్రైనేజ్ సిసి రోడ్లు మరియు శానిటేషన్ ఏర్పాటు చేస్తామని అన్నారు అలాగే వార్డు ప్రజలకు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పలు మొక్కలు అందజేశారు వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 27 లక్షల మొక్కలు పెద్దపల్లి పట్టణంలో 1.25 లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగింది అని నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు నేడు మనం నాటిన మొక్కలు పెరిగి పెద్ద చెట్లు అయి అవి మనకు ఆక్సిజన్ అందించి మనం రోగాల బారిన పడకుండా ఎంతో దోహద పడతాయని అన్నారు కళాశాల మైదానంలో నాటిన మొక్కలను కళాశాల యాజమాన్యం విద్యార్థులు సంరక్షించాలని ప్రతి ఒక్క చెట్టు పైన ప్రభుత్వం వంద రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వార్డు కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య కార్తీక్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ మరియు మెప్మా సిబ్బంది విద్యుత్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు అత్యాధునిక పరికరాలతో నూతన వ్యాయమ శాల...!





- పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంగా ఉండటం కూడా ముఖ్యమే.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



రాజన్న సిరిసిల్ల /వేములవాన, జూన్08(అక్షరం న్యూస్):

ప్రతీ ఒక్క పోలీస్ అధికారి శారీరక వ్యాయామంపై దృష్టి సారించాలని, శారీరకంగా దృడంగా ఉన్నపుడే విధులు సక్రమంగా నిర్వహించగలరని,అందులో భాగంగానే జిల్లా పోలీస్ అధికారులకు అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన జిమ్(వ్యాయమ శాల) అందుబాటులోకి తీసుకరవడం జరిగిందన్నారు.సోమవారం రోజున పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ ని పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే సిబ్బందికి ,విధులతో పాటుగా ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఆకాంక్షించారు.

జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారుల సంక్షేమనికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధికారులు , సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటానికి ఈ జిమ్ అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని అన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక,వ్యాయామం, యోగ వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలని తెలిపారు.

పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిమ్ కోచ్ తో సహా అత్యాధునిక వ్యాయమ శాల అందుబాటులోకి తీసుకవచ్చిన జిల్లా ఎస్పీ కి అధికారులు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, సి.ఐ కృష్ణ, మోగిలి, ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న కృష్ణాపురం గ్రామపంచాయతీ కార్యదర్శిని విధుల నుండి తొలగించండి...

- సక్రమంగా పారిశుద్ధ్యం పనులు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలి...
- ఎంపీడీఓ కు న్యూడెమోక్రసీ వినతి...



మహబూబాబాద్ /గార్ల /జులై 8/అక్షరం న్యూస్...

గార్ల మండలంలోని చిన్న కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని మంగలి తండా, ఎస్టీ కాలనీలలో ఇంటికి ముగ్గురు చొప్పున విష జ్వరాల బారినపడి ఆసుపత్రుల పాలయ్యారని,పారిశుద్ధ్యం లోపించి గత కొన్ని రోజులుగా పత్రికలలో వార్తలు వస్తున్న ప్రజలు ఫిర్యాదు చేసిన సదరు గ్రామపంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకుండా స్థానికంగా ఉండకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని,ప్రజలకు అందుబాటులో లేక, జి పి కార్మికులకు నెలలు తరబడి జీతాలు ఇవ్వకుండా ఉండడంతో పారిశుద్ధ్య పనులను రోజు చేయించక డ్రైనేజీల నిర్వహణ జరగక ప్రత్యేక అధికారుల పాలనలో సరైన అజమాయిసి లేక ఇష్ట రాజ్యాంగ విధులను నిర్వహిస్తూ తద్వారా నిధుల దుర్వినియోగం చేస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలికొదలేశారని న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి. సక్రు అన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గార్ల ఎంపిడిఓకు అందించడం జరిగింది. అనంతరం జి.సక్రు మాట్లాడుతూ, గత వారం రోజులుగా స్థానిక చిన్న కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధి ప్రజలు అనారోగ్య, పారిశుద్ధ్య లేమిపై నిర్లక్ష్యం వహిస్తు, బాధ్యతరహితంగా వ్యవహారిస్తున్నారని అన్నారు. మురికి కాలువల నిర్వహణ బ్లీచింగ్,చెత్తా సేకరణ పారిశుద్ధ్య నిర్వహణ లోపం తదితరమైన విషయంలో జిపి సేవలందించలేని కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గార్ల మండలం వ్యాప్తంగా అన్ని జిపి ల పరిధిలో ఈ వర్షాకాల సీజన్ కు గాను సక్రమంగా ప్రజలకు పారిశుద్ధ్యం బ్లీచింగ్ ఫాకింగ్ జరిగేలా నిరంతర పర్యవేక్షణ పెంచి, తగు చర్యలు తీసుకోవాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు.అన్ని జిపి లలో వైద్య శిబిరాలు కూడా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి

**సింగరేణి స్థలాల్లో 19వేల పట్టాలు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి దే.... ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్**



జ్యోతి నగర్ జులై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక ప్రధాన చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ హాజరై వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక మొదటి సంతకం ఉచిత విద్యుత్ పై సంతకం చేసి తను రైతుల పక్షపాతిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు అంతేకాకుండా ఆరోగ్యశ్రీ పథకం కేజీ టు పీజీ ఉచిత విద్య. ఇంద్రమ్మ ఇల్లులు. అభయ హస్తం. మహిళలకు పావలా వడ్డీ రుణాలు. 108 అంబులెన్స్. మరియు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఇల్లు కట్టుకున్న వారికి 19 వేల పట్టాలు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారిదే ఇలాంటి అనేక పథకాలు తీసుకువచ్చి ప్రతి పేదవారికి జీవితాలలో వెలుగు నింపిన మహోన్నతమైన నాయకుడు అని కొనియాడారు నాకు కూడా షాప్ చైర్మన్ గా పదవి ఇచ్చి నాకు ఉన్నతమైన గుర్తింపునిచ్చిన గొప్ప నాయకుడు అని రాజశేఖర్ రెడ్డి భౌతికంగా లేకపోవడం దురదృష్టకరమని చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాలువ లింగస్వామి, దిటి బాలరాజు, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, ఎండి ముస్తఫా, కొలిపాక మల్లయ్య, గట్ల రమేష్, కొప్పుల శంకర్, యుగంధర్, కౌతమ్ సతీష్, నాయన ఓదెలు, మారంగుల రమేష్, నజీముద్దీన్, ధూళికట్ట సతీష్, పంజా శ్రీనివాస్, ఆడెపు రవి, గుమ్మడి రవి, శ్రీనివాస్ రెడ్డి, గుంపుల తిరుపతి, గడ్డం శీను, కీర్తి నాగరాజు, దేవేందర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, గజబింకర్ బాబు, మోబిన్, డీసెంట్ శ్రీనివాస్, అల్లి శంకర్, సతీష్ గౌడ్, సిహెచ్ చంద్రమౌళి, వరలక్ష్మి, కనక లక్ష్మి, వీరితోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలు, స్త్రీలపై జరిగే హింసను నివారించి, వారికి అండగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి , జూలై -8 అక్షరం న్యూస్

బాలికలు, స్త్రీలపై జరిగే హింస నివారణకు మనమంతా కృషి చేసి వారికి అండగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్త్రీలపై హింస నివారణకు, మహిళా సంరక్షణ చట్టాలు తెలుపుతూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా రూపొందించిన పలు పోస్టర్లను అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళలకు ఫోన్ ద్వారా సలహాలను, సహాయాన్ని అందించుటకు మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 అందుబాటులో ఉన్నదని, గృహహింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, లైంగిక హింస, ఆడపిల్లల అమ్మకం, రవాణా నివారణ కోసం మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 కు ఫోన్ చేయాలని, మహిళలకు అవసరమైన సలహా, కౌన్సిలింగ్, రక్షణ చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. సఖీ కేంద్రం ద్వారా మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సహాయం, న్యాయ సహాయం, తాత్కాలిక వసతి, కౌన్సెలింగ్ అందించడం జరుగుతుందని అన్నారు. బాలికలు, స్త్రీలపై జరిగే హింసను నివారించి వారికి అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా అధికారులు, సఖీ సెంటర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఇంచార్జ్ ఏజీపీ అనిల్ కుమార్ కు సన్మానం...!

- **శాలువా కప్పి సన్మానించిన బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూలై - 08 (అక్షరం న్యూస్):

వేములవాడ కోర్టు ఇంచార్జ్ ఏజిపిగా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది పొత్తూరి అనిల్ కుమార్ ను నియమిస్తూ ఈనెల 5న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఏజిపి పొత్తూరి అనిల్ కుమార్ ను బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, మాజీ అధ్యక్షులు వేముల సుధాకర్ రెడ్డి, న్యాయవాదులు రేగుల దేవేందర్, గడ్డం సత్యనారాయణరెడ్డి, నక్క దివాకర్, బొడ్డు ప్రశాంత్ కుమార్, బొజ్జ మహేందర్, బొజ్జ నరేష్, గుజ్జే మనోహర్ ఉన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి జూలై -8 అక్షరం న్యూస్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరెల్ల లచ్చయ్య గ్రామశివారులోని సర్వే నెంబర్ 133 లో 10 గుంటలు, 160లో 21 గుంటల భూమి మోఖాపై వరి పంట వేసుకుంటున్నామని, పట్టా చేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

మడక మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య సుల్తానాబాద్ నుంచి గుంపుల వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు కొన్నిచోట్ల గుంతలు ఉన్నాయని, వాటిని మరమ్మత్తు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ ఆర్ అండ్ బీకి రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండల పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన కే.సతీష్ కుమార్ గ్రామంలోని రెండవ వార్డులో ఇటీవల సిసి రోడ్డు నిర్మించారని, వర్షపు నీరు వెళ్లేందుకు పైపులు వేయలేదని, వర్షపు నీటి ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని, వర్షపు నీటిని మురికి కాలువలోకి మళ్ళించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఆడెపు భాగ్యమ్మ తన భర్త ఆడెపు సాంబమూర్తి 2020 జూలై 25న కరోనా కారణంగా చనిపోయారని, కరోనాపరిహారం, వితంతు పెన్షన్ అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కర్తలు ఆగస్టు 3 లోగా తమ వివరాలు పంపాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **9100678543 నెంబర్ కు వాట్సప్ ద్వారా వివరాలు పంపాలి**
- **ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, జూలై-8 అక్షరం న్యూస్

ఆగస్టు 3 లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని, అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణ లలో తమ ప్రతిభను చాటుకునేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు.

గ్రామీణ ఆవిష్కర్తల సాధికారతపై దృష్టి సారించి 33 జిల్లాలు అన్నిటిని కవర్ చేయాలని, మూడు వేలకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నం కావాలని, కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధా నించాలని ఇంటింటా ఇన్నోవేటర్ 2024 లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం కొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి నియమిస్తుందని, ఇన్నోవేషన్ మిత్రులుగా జూలై నుంచి సెప్టెంబర్ వరకు సమన్వయకర్తలుగా పని చేసి జిల్లా అధికారులు, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ ప్రజలతో, విభిన్న వాటాదారులతో నిమగ్నం అవడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు.

ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు.

ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు(హై రిజల్యూషన్), ఆవిష్కరణ విధులను ప్రదర్శించే రెండు వీడియోలు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 9100678543 కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 3 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, ఈడిఎం కవిత, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఇన్నోవేషన్ మిత్ర మునింధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ ద్వారా విద్యుత్ ఫిర్యాదుల స్వీకరణ



**పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. సుదర్శన్**

పెద్దపల్లి, ప్రతినిధి జూలై -8 అక్షరం న్యూస్

ప్రజలు తమ విద్యుత్ సంబంధిత సమస్యలను విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలోనే కాకుండా ఆన్లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్ఈ కార్యాలయం నందు, ఏ. ఈ., ఏ.డి. ఈ., డి. ఈ. కార్యాలయాల్లో ప్రతి సోమవారం గత జూన్ 17 నుండి విద్యుత్ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు, గత మూడు వారాలుగా దాదాపు 31 ఫిర్యాదులు రాగా 25 ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు.

కరెంటు బిల్లు కట్టిన కూడా బిల్లు ఎఫెక్ట్ కాని వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కరెంట్ బిల్లులు క్రింది భాగంలో ఉన్న ఏఎఓ/ఈఆర్ఓ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి వినియోగదారులు సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా, ఇప్పుడు ఆన్లైన్లో ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి మొబైల్ యాప్ అందుబాటులోకి వచ్చిందని, %u+చీూణజూ% యాప్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకొని వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులు నమోదు చేయవచ్చని అన్నారు. విద్యుత్ బిల్లుకు సంబంధించిన సమస్యలు, పోల్ కి సంబంధించిన సమస్యలు, కొత్త కరెంటు మీటర్ కనెక్షన్ రిలీజ్ జాప్యం లాంటి తదితర సమస్యలను ఫోన్లోని యాప్ ద్వారా విద్యుత్ ప్రజావాణి లింకులోకి ప్రవేశించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సెప్టెంబర్ లోపు పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి, ప్రతినిధి జూలై-8 అక్షరం న్యూస్,,

సెప్టెంబర్ లోపు పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో 2019 నుంచి పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి 2019 నుంచి ప్రతి సీజన్ లో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసిన నేపథ్యంలో పెండింగ్ లో ఉన్న చిన్న, చిన్న మొత్తాల సీఎంఆర్ రైస్ డెలివరీ కు సెప్టెంబర్ చివరి నాటికి మాత్రమే గడువు ఉందని అన్నారు. మన జిల్లాలోని రైస్ మిల్లర్లు మొత్తం 10 వేల 187 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీ పెండింగ్ ఉందని, దీనికి పెనాల్టీ కలుపుకొని మొత్తం 27 వేల 983 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ సెప్టెంబర్ లోపు డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, డి.టి. సి.ఎస్., రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిపాక నిర్మాణానికి అడుగులు..

- రిజర్వాయర్ తో పెద్దపల్లి జిల్లాకు మహర్దశ..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి ప్రతినిధి జూలై 8 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. పతిపాక రిజర్వాయర్ పూర్తి చేస్తేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆ దిశగా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఎస్సారెస్పీ ఉన్నత అధికారులతో సోమవారం క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు. పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల స్వప్నం అయిన పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణమే ధ్యేయంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారు.

7.78 టీఎంసీల కెపాసిటితో నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని, దేవికొండ రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ద్వారా, గ్రావిటీ కెనాల్ ద్వారా కూడా నీటిని సరఫరా చేసేలా ప్రతిపాదనలు వారం రోజుల్లో తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సారెస్పీ సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ సంతు ప్రకాష్ రావు, జెఈ హరీష్, మోతె ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్ తో చర్చించారు. రిజర్వాయర్ యొక్క మ్యాప్ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. దీంతో పెద్దపల్లి జిల్లా రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయి. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు పట్టు వదలని విక్రమార్కుడు వలే పని చేస్తుండం జిల్లా రైతులకు మేలు చేయనుంది. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. రేవంత్ రెడ్డి గారి సహకారంతో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారి నేతృత్వంలో జిల్లా ఎమ్మెల్యే తో కలసి పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామనే మా సంకల్పం నెరవేరాలని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అన్నారు.

# వైఎస్ 75వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్







రాజన్న సిరిసిల్ల /వేములవాడ,జులై08(అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మహంకాళి చౌరస్తా బ్రిడ్జి ఆవరణలో గల అమరవీరుల స్తూపం దగ్గర సోమవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారి చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు...

వారు మాట్లాడుతూ దివంగత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు జననేత, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో తోడ్పాటున అందించిన మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు..

వారు పిసిసి అధ్యక్షునిగా మొట్టమొదటి సారిగా పార్లమెంట్ సభ్యునిగా ఎన్నిక నుండి వారితో చనువు పెంచుకొని మన ప్రాంతనికి ముఖ్యమంత్రి హోదాలో వారు వచ్చినప్పుడు నా ప్రియ శిష్యుడు ఆది శ్రీనివాస అని సంబోధించడం మర్చిపోలేని రోజు అన్నారు..వారు లేని లోటు వ్యక్తిగతంగా నాకు పూడ్చలేనిది, రాజకీయంగా ఉన్నత స్థానానికి తీసుకెళ్లినప్పుడు మర్చిపోలేనిది అన్నారు..ఎలాంటి రాజకీయ అండదండలు లేని నాలాంటి వారికి ఎందరికో ముందుకు పోవడానికి వెన్ను తట్టి ప్రోత్సహించిన మహనీయుడు అన్నారు..

ఈ ప్రాంతంలో విద్య పరంగా 4 జూనియర్ మంజూరు చేయడం జరిగింది, అగ్రహారం కాలేజ్ లో కార్పస్ ఫండ్ కట్టకుండానే సైన్స్ వింగుకు 10 లక్షల మంజూరు ఇచ్చారు..రైతాంగానికి సాగునీటి కోసం మన ప్రాంతానికి శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం 1737 కోట్ల నిధులు మంజూరు చేసారు...దీని ద్వారా వారు మరణించడానికి మునుపే 2009 కి ముందే ఫాజుల్ నగర్, చందుర్తి,రుద్రంగి నాగారం చెరువు ప్రాజెక్ట్ పూర్తి చేసుకున్నాం...గత ప్రభుత్వా నిర్లక్ష్యంతో కొన్ని ప్రాజెక్టులు ఆగిపోతే మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నువాటిని తిరిగి ప్రారంభించారు.. దీని ద్వారా మన ప్రాంతానికి బోయినిపల్లి మండలం కలుపుకొని సుమారు 95 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది..రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ పథకం ద్వారా, ఆరోగ్యశ్రీ రైతు రుణమాఫీ వంటి ఎన్నో మహోతర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు..మన ప్రాంతానికి ఎంతో సేవ చేసిన ఆ మహనీయుడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం.. వారి నాయకత్వంలో నేను ఎమ్మెల్యేగా అయి మన ప్రాంతానికి సేవ చేయాలనుకున్న..

ఇప్పుడు ఎమ్మెల్యేగా అయిన సందర్భంలో వారు లేరు అయిన వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తాం..

వారి ఆలోచన విధానాన్ని తీసుకెళుతున్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించే సహకారంతో మన ప్రాంతానికి రావలసిన నిధుల్ని తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తా...

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 100% ఫీజు రాయితీ కల్పించాలి

- తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్
- తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత



పెద్దపల్లి టౌన్ జూలై 8 అక్షరం న్యూస్

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 100% ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంద్యాల రాజశేఖర్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో జర్నలిస్టుల పిల్లలకు 100% ఫీజు రాయితీ ప్రైవేటు విద్యాసంస్థల్లో కల్పిస్తామని చెప్పి పది సంవత్సరాలు అయిన అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు .ఇప్పటికైనా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇల్లు జర్నలిస్టుల సంక్షేమానికి నిధుల కేటాయింపు తో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 100% ఫీజు రాయితీ కల్పించాలని అదేవిధంగా ప్రైవేటు కార్పొరేటు ఆసుపత్రుల్లో 75% ఫీజు మాఫీ చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు .పెద్దపెల్లి జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్ జిల్లా ఉపాధ్యక్షులు కన్నూరి అంజి మిగతా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో తిరుగులేని నేత వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి

చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకుంటున్న నాయకులు



పెద్దపల్లి టౌన్ జూలై 08 అక్షరం న్యూస్

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడని నిసత్తువలో ఉన్న కాంగ్రెస్ పార్టీని పాదయాత్ర చేసి అధికారంలోకి తెచ్చిన నాయకుడని సంక్షేమంతోపాటు డెవలప్ మెంట్ ను పరుగులు పెట్టించిన జననేత అని కొనియాడారు పెద్దపల్లి ఎమ్మెల్యే సోమవారం పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాల మేరకు ఉమ్మడి రాష్ట్ర మాజీముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆ రోజుల్లో ఉమ్మడి రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల బాధలను గుర్తించి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి రాష్ట్రంలో అధికారం తీసుకోవచ్చు అందుకు ఎంతో కృషి చేశారని అలాగే ఇందిరమ్మ ఇల్లు విద్యార్థులకు ఫీజు రీమేస్మెంట్ ముఖ్యంగా పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని వారన్నారు అలాగే ముఖ్యంగా రైతుల కొరకు ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకుపోయారని తెలుగు ప్రజల గుండెల్లో తిరుగులేని మహానేత వైయస్ఆర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు అలాగే నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజల మన్నలను పొందుతూ ముందుకు పోతున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేస్తూ ప్రజల మధ్యనే ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు నూగిళ్ల మల్లయ్య భూతగడ్డ సంపత్ అంబరీష్ సోనీ శ్రీకాంత్ స్వరూప కుమార్ యాదవ్ పుష్పకళ శ్రీమాన్ పైడి రవి మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు ఈర్ల స్వరూప రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ బిసి సెల్ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు అభిలాష్ ఈరాష్ట్ర ఉపాధ్యక్షులు బొంకూరి అవినాష్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ పెద్ద కలవల ఉపసర్పంచ్ సంతోష్ కాంగ్రెస్ నాయకులు నదీమ్ రఫ్ నాంసాని శ్రీనివాస్ మానుపాటి రవి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ 75 వ జయంతి వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు**



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 08 (అక్షరం న్యూస్):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ.. వైయస్సార్ వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శమని, రాజకీయాల్లో ఇచ్చిన మాటకు కట్టుబడిన మహానేత అని కొనియాడారు. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న వైఎస్సార్ స్ఫూర్తితో, హత్ సే హాత్ జోడో యాత్ర చేసానని రాహుల్ గాంధీ ప్రకటించడం వైఎస్సార్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. రాజశేఖర్ రెడ్డి 2004 మే 14న తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, ఉచిత విద్యుత్, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిల రద్దుపై తొలి, మలి సంతకాలు చేసి ప్రజలకు మరింత దగ్గరయ్యారని గుర్తు చేశారు. అది మొదలు ఎన్నో ప్రజా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసారని, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలు ఆయనను చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, మాజీ వైస్ ఎంపిపి మాడుగుల ఎజ్రా, చిదురాల స్వరూప, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ ఎంపిటిసి బొల్లంపల్లి రమేష్, పొన్నాల మురళి, బొల్లంపల్లి షద్రేక్, గట్టు ప్రభాకర్, పూర్ణచందర్, పోల్సాని గోపాల్ రావు, కొమురయ్య, కుమారస్వామి, సతీష్, కళావతి, స్వర్ణలత, మంజుల, శారదా, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ పై హత్యా నేరం కేసు నమోదు చేయాలి

**ప్రజా సంఘాల డిమాండ్..**



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 08(అక్షరం న్యూస్):

అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి, బాధ్యులైన కానిస్టేబుళ్ల పై హత్యా నేరం తో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పోలీస్ శాఖలో కుల వివక్ష సిగ్గుచేటని విమర్శించారు. ఎస్సై ఆత్మహత్య కేసును పారదర్శకంగా విచారణ జరిపి, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సై కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.5 కోట్లు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, పిల్లల చదువులు ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిచో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కవ్వా లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, ఎదులాపురం తిరుపతి, చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, రేణికుంట్ల బిక్షపతి, ముప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పానుగంటి సత్యం అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జులై 8 / అక్షరం న్యూస్ :- దమ్మపేట మండల సీనియర్ రాజకీయ నాయకులు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం (72) గత రాత్రి అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న స్థానిక మరియు మండలనాయకులు, అభిమానులు వేలాదిమందిగా ఆయన నివాసం నాకు తరలివచ్చి, సత్యం భౌతికయానికి నివాళులర్పించారు. గౌడ సంఘానికి పెద్ద దిక్కు అయినా పానుగంటి సత్యం మృతి పట్ల స్థానిక, మండల గౌడ సంఘం0 ఆయన కుటుంబానికిసానుభూతులు తెలియజేసింది.ఆయన గురించి జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మండలంలోని తిరుగులేని నాయకుడిగా, జిల్లా,రాష్ట్ర నాయకుల మన్నన లను పొందుతూ ఎంత ఎదిగినా ఒదిగే లక్షణంతో ఆయన రాజకీయ ప్రయాణం సాగించారని, ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం లో కొనసాగి నా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కు ఆయన ఎంతగానో కృషి చేశారని, ఆయన మరణంపార్టీకి, అభిమానులకుతీరని లోటు అని ఆయన కుటుంబానికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తానని తెలియజేశారు. సత్యంమరణం గురించి స్థానిక మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో రాజకీయ చతురత కలిగిన ఓ గొప్ప నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన కుటుంబానికిసానుభూతి తెలియజేశారు. ఆయన అంతిమయాత్రలో భాగంగా దమ్మపేట మండల నాయకులు వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరాల రమేష్, గట్ల సర్వేశ్వరరావు, కె వి సత్యనారాయణ, పానుగంటి రాంబాబు, మరియుమండల, స్థానికతెలుగుదేశం, కాంగ్రెస్కార్యకర్తలు,ఆయన అభిమానులు, గౌడ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **జిల్లా స్థాయిలో తప్పనిసరిగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల జాబితా, ఖాళీల తుది జాబితా సిద్ధం చేయాలి**
- **జూలై 9 నుంచి జూలై 12 వరకు బదిలీలకు దరఖాస్తుల స్వీకరణ**
- **జిల్లా స్థాయి క్యాడర్ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ, పెండింగ్ కోర్టు కేసులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి, ప్రతినిధి జూలై-8 అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి క్యాడర్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ , పెండింగ్ కోర్టు కేసులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఉద్యోగ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ బదిలీలకు అవకాశం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, జిల్లా క్యాడర్ పోస్టుల బదిలీ ప్రక్రియ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు.

ప్రభుత్వ ఉత్తర్వులలోని నిబంధనల ప్రకారం 4 సంవత్సరాలు ఒకే చోట సర్వీసు పూర్తి చేసిన సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాలని, అదే సమయంలో 2 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, జూలై 9 నుంచి జూలై 12 వరకు బదిలీల కొరకు దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలో నాలుగు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి తప్పనిసరిగా బదిలీ కావాల్సిన ఉద్యోగులు, శాఖ పరిధిలోని ఖాళీల తుది జాబితాను రూపొందించి ఉద్యోగస్తులకుఅందుబాటులో పెట్టాలని, రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులలోని ప్రాధాన్యత క్రమం వరుసలో బదిలీలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా స్థాయి క్యాడర్ బదిలీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బదిలీ కోసం వచ్చిన దరఖాస్తు వివరాలను నమోదు చేసి పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి నిబంధనల ప్రకారం బదిలీ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని, జిల్లాస్థాయి క్యాడర్ పోస్టుల బదిలీ దరఖాస్తులను కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసే కమిటీ పరిశీలిస్తుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ, పంచాయతీ రాజ్, ఖజానా శాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖలు, రెవెన్యూ శాఖ, మొదలగు వివిధ శాఖల్లో బదిలీల ప్రక్రియ స్థితిగతుల వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న కోర్టు కేసుల వివరాలు శనివారం నాటికి అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సికాస పునర్నర్మాణం కోసం పనిచేస్తున్న రమాకాంత్ అలియాస్ హుస్సేన్...మావోయిస్టు నేత అరెస్ట్




జ్యోతి నగర్ జులై 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గత రెండు నెలల నుండి మావోయిస్టు బావాజలన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశం మరియు సి కా స పునర్నిర్మాణం కొరకు పనిచేస్తున్న మావోయిస్టు నేత రమాకాంతం అరెస్టు చేసామని కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మావోయిస్టుపార్టీ సానుభూతి పరులు కోల్ బెల్ట్ ఏరియాలో కరపత్రాలు విడుదల చేస్తున్నారని ధీనిపై పూర్తిస్థాయి విచారణ కొరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఆదేశాల మేరకు ఎగ్గడి బాస్కర్ డి .సి .పి మంచిర్యాల ఆద్వర్యంలో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేయటం జరిగినది. ఈ క్రమంలో ఈ రోజు కొందరు వ్యక్తులు సి కా స పునర్నిర్మాణం కోసం మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరేయ లలో తిరుగుతున్నారన్న సమాచారం మేరకు ఏ. రవి కుమార్ ఏసీపీ బెల్లంపల్లి , %ఖ%. శశిధర్ రెడ్డి సీఐ మందమర్రి , జి. రాజశేఖర్ ఎస్ఐ రామకృష్ణాపూర్ వారి యొక్క సిబ్బంది తో రామకృష్ణాపూర్ మరియు మందమర్రి ప్రాంతంలో పెట్రోలింగ్ చేయమనీ ఆదేశించగా సీఐ మందమర్రి, %వా× =ఖూ% గార్లు %=.ఖ% -1 మైన్ రోడ్డు ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తున్నారు. ఒక వ్యక్తి నల్లటి బ్యాగు భుజానికి వేసుకొని కనిపించగా అతనిని చూసి ఆపడానికి ప్రయత్నం చేయగా అతడు అక్కడినుండి పారిపోతుండగా అతనిని ఆపి పట్టుకొని అతని వద్ద బ్యాగును చెక్ చేయగా ఆ బ్యాగులో మావోయిస్టుపార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు బ్యాగులో ఉన్నవి . వెంటనే మందమర్రి సిఐ బెల్లంపల్లి ఏసీపి కి సమాచారం ఇవ్వగా బెల్లంపల్లి ఏసిపి వచ్చి అతన్ని విచారించగా తన పేరు లిమహ్మద్ హుస్సేన్ ఏ సుధాకర్ ఏ రమాకాంత్ మావోయిస్టును అని నేను జమ్మికుంట నివాసస్థుడులి అని చెప్పినాడు. పంచ నామ నిర్వహించీ అతని బ్యాగులో ఉన్నా మావోయిస్టు పార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు మరియు సెల్ ఫోన్ అతని వద్ద నుండి సీజ్ చేసి ,అతన్ని కస్టడీకి తీసుకోవడం జరిగింది.

### నిందితుని గత నేర నేపథ్యం....

మహ్మద్ హుస్సేన్ ఏ సుధాకర్ ఏ రమాకాంత్ జమ్మికుంట నివాసస్థుడు 1978 నుండి 1981 వరకు %ఖఖ%-2 మైన్ జనరల్ మాజ్దూర్ గా పనిచేసి మావోయిస్టు భావజాలాలకి ఆకర్షితుడై సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేసి మావోయిస్టు పార్టీలో చేరి వివిధ హోదాలలో పనిచేస్తూ ఉత్తర తెలంగాణ కమిటీ మెంబర్గా ఎదిగినాడు. ఇతను సికాస వ్యవస్థాపక సభ్యుడిగా సి. కా. స సి ఓ గా పనిచేసినాడు. ఆ కాలంలో ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లో సుమారు 28 క్రిమినల్ కేసులు నమోదయి గతంలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినాడు. చివరిసారిగా 2009లో ఝార?ండ్ రాష్ట్రంలో బొకారో జిల్లాలో అరెస్టై 2013 వరకు జైలు జీవితం గడిపి బయటకు వచ్చినాడు. ఇతనికి మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ మెంబర్ చంద్రన్న మరియు బండి ప్రకాష్ ఏ ప్రబాత్ లు డబ్బులు పంపించి కోల్బెల్ట్ ఏరియాలో సికాస పునర్నిర్మాణానికి కృషి చేయవలసిందిగా ఆదేశించినారు. అందులో భాగంగానే 2020 సంవత్సరం నవంబర్ లో క్యాతనపల్లి గ్రామానికి చెందిన గురజాల రవీందర్ ఇంటిలో సి సి మెంబర్స్ వారణాసి సుబ్రహ్మణ్యం మరియు వారణాసి విజయలక్ష్మి మరికొంత మంది తో సమావేశమై ,అట్టి సమావేశంలోని తీర్మణాలకు అనుగుణంగా మహ్మద్ హుస్సేన్ కోల్ బెల్ట్ ఏరియాలో సి కా స పునర్నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నాడు. %జతీ చీశ:55 /2021 ఖ/రావష 120.120(ఎ)తీ/ష 34 ఖూజ రావష 10.13.18.18(ఎ ) ఖూఖూ ాాఖ్ ాూ% రామకృష్ణాపూర్ లో నిందితుడుగా ఉన్నాడు.

### అరెస్ట్ అయిన మావోయిస్టు వివరములు

మహమ్మద్ హుస్సేన్ %ం/శీ% అంకుష్, వయస్సు 73, కులం:దూదేకుల, వృత్తి : సికాస %జ.ా%, కోల్బెల్ట్ ఏరియా, మందమర్రి , ప్రస్తుతం తను జమ్మికుంట ఏరియాలో పద్మశాలి వాడ తెలిపినాడు .

# మహిళా సాధికారతకు పెద్దపీట

**స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహకాలు**

**పలు స్వయం సమృద్ధి వ్యాపారాలకు తోడ్పాటు**

హైదరాబాద్,జూలై8(అక్షర న్యూస్

మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, కీలక ప్రాంతాల్లో మహిళా సంఘాలతో తెలంగాణ వంటకాల అమ్మకం దుకాణాలు ప్రారంభించిన ప్రభుత్వం...గ్రామీణ మహిళల ఆదాయ వనరలు పెంచే దశగా చర్యలు చేపట్టింది. వారితో నాటుకోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తులు విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయించనుంది. బ్యాంకుల ద్వారా వారికి ఆర్థికసాయం అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే డ్వాక్రా సంఘాలకు రుణాలు అందించడం, వడ్డీ రాయితీలతో వారి కాళ్లపై వారు నిలుదొక్కుకునేలా చేయూత అందించిన ప్రభుత్వం...వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మరో కీలక ముందడుగు వేస్తోంది.

గ్రామీణ ప్రాంతాల్లో మహిళాల ఆదాయం పెంచే మార్గాలను అన్వేషిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో నాటుకోళ్ల పెంపకం, పౌల్ట్రీఫారాలు ఏర్పాటుతోపాటు పాడి ఉత్పత్తులు, చేపల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకులతో చర్చించి మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించనుంది. ఆసక్తి, అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాకు 500 మంది డ్వాక్రా సభ్యులకు పాడి పశువులు అందజేయనున్నారు. దీనికి నాలుగున్నర కోట్లు ఖర్చు కానుంది. ఒక్కొక్క సభ్యురాలికి ఒకటి లేదా రెండు పాడి గేదెలను అందజేయనున్నారు. దీనికోసం లక్ష రూపాయలు రుణం ఇవ్వనున్నారు. పశువులు మేపుకునేందుకు అనువైన ప్రాంతం ఉన్న వారికే వీటిని మంజూరు చేయనున్నారు. నాటుకోళ్ల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడానికి ప్రభుత్వం సాయం అందించనుంది.

ఒక్కో జిల్లాకు 3 కోట్లతో రెండు వేల డ్వాక్రా గ్రూప్ సభ్యురాళ్లకు నాటుకోళ్లను అందించనున్నారు. దీనికోసం ఒక్కొక్కరికీ 15వేల రూపాయల రుణం అందజేస్తారు. వీటి ద్వారా దాదాపు 100 వరకు నాటు కోళ్ల పిల్లలను తెచ్చి పెంచుకునే అవకాశం ఉంది. వీటితోపాటు కోళ్ల ఫారాలు పెట్టుకునేందుకూ ఆర్థికసాయం చేయనున్నారు. ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఒక్కో యూనిట్‌కు రెండు లక్షల 91వేల రూపాయలు రుణం అందించ నున్నారు. సొంతంగా స్థలం ఉండి షెడ్డు వేసుకుని ఫారం ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చే డ్వాక్రా గ్రూప్ సభ్యురాళ్లకు వీటిని మంజూరు చేయనున్నారు. కోళ్ల ఫారం నిర్వహణపైనా వీరికి శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే చేపల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు సైతం ప్రభుత్వం రుణం మంజూరు చేయనుంది. పాల విక్రయ కేంద్రాలను సైతం మండలానికి ఒకటి చొప్పున మహిళా సంఘాలకు అందజేయనున్నారు. బస్టాండ్లు(ఃబీబ ఃాబిజీనిట), రైల్వేస్టేషన్లు, సినిమా థియేటర్లు, రైతు బజార్లు ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఒక్కో యూనిట్‌కు లక్షా 90వేల రూపాయల రుణం ఇవ్వనున్నారు. డ్వాక్రా సంఘాలకు ఉమ్మడి ఏపీలోనూ ప్రభుత్వాలు సాయం అందించాయి. మహిళలు ఆర్థికంగా నిలదొక్కునేందుకు వారితో కుట్టుపరిశ్రమలు ఏర్పాటు చేయించారు. అలాగే డ్వాక్వా ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రోత్సహించారు. గేదెలు కొనుగోళ్లు రుణాలు, గొర్రెల పెంపకానికి సాయం వంటివి చేశారు. మళ్లీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు సాయం చేస్తున్నారు.

# భూ వివాదాల్లో రాజకీయ జోక్యం వల్లే రైతుల ఆత్మహత్యలు...

# ప్రజాభవన్ లో వైయస్ ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ లోకేష్ యాదవ్**



ఖమ్మం/వైరా జూలై 8 (అక్షరంనూస్)

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రజాభవన్ లో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు , ఇంచార్జ్ దీపదాస్ మున్షి వారుతో కలిసి టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 08 అక్షరం న్యూస్: రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బేగంపేట గ్రామ కాంగ్రెస్ యూత్ నాయకులు సందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి (75) జయంతివేడుకను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి బేగంపేట్ ప్రభుత్వ దావకాన లోని రోగులకు పండ్ల పంపిణీచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగం దశరథం,కందుకూరి శ్యామ్ మాదాసి శ్రావణ్, నవీన్ , దావకాన సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు పరీక్ష కోసం గడువు పెంచాలి..

- పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్,
- ఖమ్మం గ్రంథాలయం ఎదుట నిరసన...




ఖమ్మం/తల్లాడ జూలై 8 (అక్షరంన్యూస్)

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వ తక్షణమే డీఎస్సీ అభ్యర్థులకు పరీక్ష రాయడం కోసం గడవు పెంచాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నిరుద్యోగ నాయకులు రమేష్ కొండలరావు లు డిమాండ్ చేశారు.ఖమ్మం నగరంలోని గ్రంథాలయం ఎదుట డీఎస్సీ అభ్యర్థులకు పరీక్ష కోసం గడువు పెంచాలని నిరసన వ్యక్తం చేశారు.హాస్టల్ వెల్ఫేర్ పరీక్ష జరిగి తర్వాతసీ పరీక్షకు మధ్యలో కేవలం 15 రోజులు గడువు మాత్రమే ఉన్నందున డీఎస్సీ కోసం ప్రిపేర్ అయ్యే అవకాశం లేదన్నారు. 12 సంవత్సరాల నుండి డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న డీఎస్సీ అభ్యర్థులకు కేవలం 45 రోజులు గడువు పెంచడం రాష్ట్ర ప్రభుత్వానికి కుదరదా అని ప్రశ్నించారు. పెండ్లిలు చేసుకోకుండా పెళ్లిళ్లు చేసుకున్న తర్వాత కూడా పిల్లల్ని కనకుండా త్యాగాలు చేసి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నటువంటి నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాట వాడకుండా వారికి న్యాయంచేయాలన్నారు. తక్షణమే ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల న్యాయమైనటువంటి డిమాండ్ పరిష్కారం కోసం మానవతా కోణంలో పరీక్ష రాయడానికి 45 రోజుల గడువు పొడిగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు శ్రీను, మహేందర్, డీఎస్సీ అభ్యర్థులు మమత రాకేష్ శ్రీనివాస్ అమర్నాథ్ శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## గానకోకిల పురస్కారానికి నూనె రాజేశం ఎంపిక



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 08 అక్షరం న్యూస్ :ఉద్యమ గాయకుడు, ధూమ్ ధాం కళాకారుడు నూనె రాజేశంను "ఉద్యమ గానకోకిల" పురస్కారంకు ఎంపిక చేసినట్లు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యమాలకు, పోరాటాలకు ఆయువు పట్టయిన ఉత్తర తెలంగాణ ప్రాంతంలో సహజ వనరులు, నిధులు, ఇసుక, క్వారీ, బొగ్గు, నీళ్లు సమృద్ధిగా ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ, సంపదను ఇతర ప్రాంతాలకు తరలించడం అన్యాయమని అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రాంత వనరుల పరిరక్షణ కొరకే తమ సంస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ఈనెల 12న కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఆవిర్భావ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులకు సన్మానం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉత్తమ కవి గాయక నాయకుడు నూనె రాజేశం ఎంతో పేరు గడించాడని, అందుకే అతనికి ఈ పురస్కారానికి ఎంపిక చేశామని తెలిపారు. తనను పురస్కారానికి ఎంపిక చేసిన మెకల చంద్రశేఖర్ యాదవ్ కి, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ లకు నూనె రాజేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

---

**రెవెన్యూ, పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లు కి తలవచ్చవద్దు ...**

**రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**




ఖమ్మం/వైరా జూలై 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం:- ఖమ్మం జిల్లాలో భూ వివాదాల్లో రాజకీయ జోక్యం తో రైతు ఆత్మహత్యలు ప్రారంభం అవుతున్నాయి అని, రెవెన్యూ, పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లు కి తలవచ్చవద్దు అని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా ఆఫీస్ బెరర్స్ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు బొంతు రాంబాబు మాట్లాడుతూ రాజకీయ జోక్యం తో భూ సమస్యలు జటిలం అవుతు పరిష్కారం కాని పరిస్థితి నెలకొంది అని అన్నారు, రాజకీయ అడ్డ,ధన,కండ బలం కలిగిన వారిని ,భూ కబ్జాదారులను ఎదురించే శక్తి లేక ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి జిల్లాలో పెరిగింది అన్నారు ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ దృష్టికి వచ్చిన భూ సమస్యలు రెండు వైపులా వాస్తవా పరిస్థితులు సమగ్రంగా పరిశీలించి పరిష్కారం కోసం కృషి చేయాలి అని రాజకీయ కోణం లో ఏటి పరిస్థితి లో ఒకవైపు తమ మద్దతు, సపోర్ట్ సరికాదని అన్నారు.సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అందుకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్తాయి బడ్జెట్ లో కేటాయించాలని డిమాండ్ చేశారు.

రైతు బోరోసా సాగు దారులు కు తక్షణమే విడుదల చేయాలి అని, ఎన్నికల మానిఫెస్ట్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు భరోసా అందించాలి అని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ ప్రక్రియ చేపట్టాలి అని అన్నారు. 2018 డిసెంబర్ 12 కంటే ముందే బ్యాంకు లో వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులకు రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి, పహాణి ద్వారా బ్యాంకుల్లో అప్పు తీసుకున్న రైతులకు రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, సహాయ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు,బిక్కసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసిస్తూ...

**వైరా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నేతలు..**



ఖమ్మం/ వైరా జూలై 8 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ ఆధ్వర్యంలో వైరా అర్బన్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చింతనిపు రామారావు అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలపై వైరా ఎమ్మార్వో ఆఫీస్ నందు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఆరు మాయలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చివరకు రైతులను కూడా మోసం చేసే పనిలో భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన అర్హులైన ప్రతి రైతుకి ఎటువంటి ఆంక్షలు లేని రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆరు నెలలు గడిచిన ఇంతవరకు రెండు లక్షల రుణమాఫీని చేయకపోవడం చాలా బాధాకరమని ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడిన కానీ ఇంతవరకు ఎలాంటి కార్యాచరణ లేదని రైతు భరోసా పేరుతో ఇచ్చి నా హామీని వెంటనే నెరవేర్చాలని అలాగే మ్మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఎకరాకు రైతు భరోసా కింద 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని కౌలు రైతులకు 15000 రూపాయలు ఇస్తామని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 ఇస్తామని చెప్పిన హామీలను వెంటనే నెరవేర్చాలని అంతేకాకుండా పంట బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని ఇంతవరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్నటువంటి ఈ యొక్క ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతాపార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైరా అర్బన్ మండలం అధ్యక్షులు ఏలే భద్రయ్య, వైరా రూరల్ మండల అధ్యక్షులు కోసూరి గోపాలకృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు ఏపూరి శ్రీనివాస్, వైరా టౌన్ జనరల్ సెక్రెటరీ మనుబోలు వెంకటకృష్ణ, నల్లమోతు కోటిరెడ్డి, బత్తుల పుల్లయ్య, జువాజ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైరా గండగలపాడు గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ సీసీ రోడ్డును,స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి...

- -డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు ఇమ్మడి.రామారావు లు డిమాండ్.
- గత అనేక సంవత్సరాలుగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోకుండా ఆక్రమణదారులతో కుమ్మకైన అధికారులు.
- డి.వై.యఫ్.ఐ,రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కి విన్నతి...



ఖమ్మం/ వైరా జూలై 8 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గండగలపాడు గ్రామంలో ప్రభుత్వ సీసీ రోడ్డును,స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమింకున్న అధికారులు వారితో కుమ్మక్కై కనీస చర్యలు తీసుకోవడం లేదని వెంటనే స్వాధీనం చేసుకోవాలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,రైతు సంఘం జిల్లా నాయకులు ఇమ్మడి.రామారావు లు డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులకు డి.వై.యఫ్.ఐ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో విన్నతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గతంలో గ్రామ పంచాయితీ నిధులతో గ్రామ పాఠశాలకు,దేవాలయానికి వెళ్ళే,రైతులు నడిచే ప్రభుత్వ స్థలం దారిలో సీసీ రొడ్డును నిర్మించారని,ఆ రోడ్డుపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి ఇల్లు కట్టారని ఆ ఇంటికి పంచాయితీ కార్యదర్శి అనుమతి కుడా ఇచ్చాడని వారు ఆరోపించారు.ఇదేంటని ప్రశ్నించిన వారిపై అధికార అండతో రైతులపై కేసులు పెట్టించాడని,పాఠశాలకు,దేవాలయానికి వెళ్ళే,రైతులు విద్యార్థులు వేరే మార్గం ద్వారా చుట్టూ తిరిగి వెళ్తున్నారని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు.అలాగే గ్రామ పంచాయితీ తీయి%శీ%చిన భావి ప్రక్కన ప్రభుత్వ 50 గజాల స్థలాన్ని మరో వ్యక్తి ఆక్రమించుకున్నాడని,ఫలితంగా భావి దగ్గర నీళ్లకు ఇబ్బంది అవుతుందని వారు తెలిపారు. ఈ రెండు సమస్యలపై గత అనేక సంవత్సరాలుగా వైరా మున్సిపాలిటీ కమిషనర్ కి, జిల్లా ఉన్నత ఆదియారులకు పిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడం లేదని, ఆక్రమణ దారులతో కుమ్మకు అయ్యరనే అనుమానం కలుగుతోందని వారు అన్నారు.పైగా ప్రశ్నించిన రైతులపై అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారని, వెంటనే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ సీసీ రోడ్డుపై అక్రమంగా నిర్మించిన ఇంటిని ధ్వంసం చేసి స్వాధీనం చేసుకోవాలని,స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ వైరా పట్టణ అధ్యక్షుడు చిత్తారు.మురళి,తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు వాసిరెడ్డి. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

– ఆర్జి-3 జి ఎం ఎం సుధాకర్ రావు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 08 అక్షరం న్యూస్: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు.రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గని ఫేస్-2 భద్రకాళి ఆలయ ప్రాంగణములో సోమవారము నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా భద్రకాళి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు సుమారు 300 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, ఉద్యోగులచేత లక్షలాది మొక్కలను నాటించడం, వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేల మొక్కలను స్వయంగా నాటి లిట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణలి పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్ గారి మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి నాటించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వీలయినన్ని మొక్కలు నాటుతూ, మన బంధుమిత్రులతో కూడా మొక్కలు నాటిస్తూ, పర్యవనాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం సింగరేణిలోనే మొదటిసారిగా ఆర్.జి-3 ఏరియాలోని ఓ.సి-1 ఈ వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరం అన్నారు. అందుకు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.రాధాకృష్ణ, అటవీ అధికారి బానోత్ కర్ణ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, ఐఎన్టియుసి ప్రతినిధి గడ్డం తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఫారెస్ట్రీ డీజీఎం బానోత్ కర్ణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## నూతన రెస్క్యూ జీఎం కు సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 08 అక్షరం న్యూస్ :రామగుండం రీజియన్ రెస్క్యూ జనరల్ మేనేజర్(జీఎం) గా బాధ్యతలు చేపట్టిన కాంరెడ్డి.శ్రీనివాస్ రెడ్డిని ఐ ఎన్ టి యు సి నాయకులు బత్తుల రమేష్ (ఆక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్) సోమవారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగుండం రిస్క్ స్టేషన్ సూపరింటెండెంట్ బింగి.మాధవరావు, ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కృతజ్ఞత సభ ను విజయవంతం చేద్దాం.....!



బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు రేగుల.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 08 (అక్షరం న్యూస్):

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి

కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా శ్రీ బండి సంజయ్ ని రెండవ సారి భారీ మెజారిటీతో గెలిపించిన వేములవాడ నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞత సభ ద్వారా కృతజ్ఞతలు చెప్పడానికి వేములవాడ భీమేశ్వర గార్డెన్ ఉ11:00 గం లకు సభ నిర్వహించుకోవడం జరుగుతుంది రెండవ సారి పార్లమెంటు సభ్యులు గా గెలిచిన అనంతరం కేంద్రంలో హెూమ్ శాఖ సహాయ మంత్రి గా భద్యతలు చేపట్టడం కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు దక్కిన గౌరం కనుక బండి సంజయ్ తనను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞత ద్వారా సభ నిర్వహిస్తున్నందున పార్టీలకు అతీతంగా వేములవాడ నియోజక వర్గం లో జరుగుతున్న కార్యక్రమం కనుక వేములవాడ పట్టణ ప్రజలు , అన్ని రంగాల,వాణిజ్య,వ్యాపార,సేవా,ధార్మిక,ఆరోగ్య,వివిధ క్షేత్రాల,ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో పాల్గొని కృతజ్ఞతలు సభను విజయవంతం చేయవలసిందిగా కోరుకున్న వేములవాడ బిజెపి పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు.

## ఎన్టిపిసి రామగుండం పురవీధుల గుండా జగన్నాథ రథయాత్ర



జ్యోతి నగర్ జులై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి టౌన్షిప్ లోని జగన్నాథ ఆలయం నుంచి ఆదివారం సాయంత్రం రథయాత్ర నిర్వహించారు. ఉత్కల్ సమాజ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నిర్వాహణలో ఈ యాత్ర జరిగింది. ఈ యాత్ర ప్రారంభోత్సవానికి రామగుండం ఎన్టిపిసి డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు హాజరై ప్రారంభించారు. మనీ మా అనే నినాదాలతో రథయాత్ర కొనసాగింది. జగన్నాథ బలభద్ర విగ్రహాలతో ఊరేగింపు కొనసాగింది. ఉదయం టౌన్షిప్ లోని జగన్నాథ ఆలయంలో పూజలు నిర్వహించారు.

దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయిదాస్ పుత్కల్ సమాజ్ నిర్వాహకులు ఎస్ఎన్ స్వైన్ జనరల్ మేనేజర్ ఎల్ త్రిపాటి సింగరాయ ఈజీ ఎం విజయ్ కుమార్ సిక్సర్ టెంపుల్ కమిటీ నిర్వాహకులు వేదుల చంద్రశేఖర్ మనోజ్ జ విగిరి తదితరులు పాల్గొన్నారు.

# పదవులు కోరుకుంటే రావు.. ప్రజల మనసులో ఉంటేనే పదవులు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట , జులై 8 ( అక్షరం న్యూస్

నాయకులకు పదవులు కోరుకుంటే రావని, ప్రజల మనసులో ఉంటేనే పదవులు అవే వస్తాయని గ్రామాలల్లో చేసిన అభివృద్ధి పనులే శాశ్వతంగా ఉంటాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం మరియు సర్పంచ్ లు, ఎంపిటిసిల ఆత్మీయ వీడ్కోలు సమావేశాలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కు పలువురు పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వన మహెూత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొక్కను నాటి, నీరు పోశారు.

## ఉండ్రు శ్యాంబాబు జన్మదిన రోజున వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ ..



ఖమ్మం/ తల్లాడ జూలై 8 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు పుట్టినరోజును పురస్కరించుకొని కొత్త బస్టాండ్ సెంటర్లో

పండ్లు కూరగాయలు అమ్ముకుంటున్న వీధి వ్యాపారులకు మూడు గొడుగులను అందించారు. అనంతరం లయన్స్ ఐ హాస్పటల్లో పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫాస్ట జిల్లా గవర్నర్ డాక్టర్ కాపమురళి కృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజులు పెళ్లి రోజులు సేవా కార్యక్రమాల మధ్య ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు కోశాధికారి మరికంటి రాంగోపాల్ జోన్ చైర్మన్లు పెనుగొండ ఉపేందర్ రావ్ ఉండ్రు వరలక్ష్మి

జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొల్ల రాంబాబు తాటికొండ రాము జాల మహాలక్ష్మి దాసు చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు జన్మదిన వేడుకలు..







ఖమ్మం/ వైరా జూలై 8 (అక్షరంన్యూస్)

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో లయన్ ఉండ్రు శ్యామ్ బాబు పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిరకి చెందిన బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న తోట కళ్యాణి కు లాప్టాప్ కు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా వైరా కి చెందిన బోడా అరుంధత కి కుట్టు మిషన్ అందించారు. ఈ కార్యక్రమములో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం లాప్టాప్ లు గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా అందించాము అని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమము లో లగడపాటి ప్రభాకరరావు, జోనల్ చైర్మన్ ఉండ్రు వరలక్ష్మి, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, ఉండ్రు అజయ్ బాబు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీపీ సేవలు మరువలేనివి



– ఆర్ఎంపి పి.ఎం.పి మండల అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్

రామగిరి పెద్దపల్లి జిల్లా) జూలై 08 అక్షరం న్యూస్ :

తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మండలానికి చేసిన సేవలు మరువలేని అని రామగిరి మండలం ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్ అన్నారు.సోమవారం రామగిరి మండలంలోని రామయ్య పల్లె గ్రామంలో తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా మండల ఆర్ఎంపి డాక్టర్ల ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే భవిష్యత్తులో మరిన్ని అత్యుత్తమైన పదవులు స్వీకరించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి ఉపాధ్యాయులు ఈ రమేష్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, కోశాధికారి అనిల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పెండయ్య, అశోక్, సురేష్, ఇజ్జగిరి రాజు, రామ్ చందర్ రెడ్డి, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాన దాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 8: మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్, అభివృద్ధి ప్రధాన దాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను రఘునాథపల్లి మండల కేంద్రంలో పెద్దఎత్తున నిర్వహించారు. సోమవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని బస్టాండ్ వద్దా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కడియం అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి దేవాదుల ప్రాజెక్టును రూపకల్పన చేసి నియోజకవర్గానికి గోదావరి జలాలను అందించారని అన్నారు. రానున్న రోజుల్లో కడియం శ్రీహరి నాయకత్వంలో రఘునాథపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొల్లం అజయ్, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు గంగిడి నరసింహారెడ్డి, చీమలపాటి రవీందర్, నాయకులు గొరిగె రవి, మేకల నరేందర్, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ ,మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్యగౌడ్, నాయకులు, మహమ్మద్ బాసు మియా, గాదె మహేందర్ రెడ్డి,గడ్డమీది కిరణ్ గౌడ్,నామాల బుచ్చయ్య, చెంచు రమేష్ రెడ్డి, కావటి భాస్కర్, లోనె శ్రావణ్, గట్టేశం, కడియం యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ హైవేను పరిశీలించి రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని హెచ్. కె. ఆర్. రోడ్ వేస్ వారికి ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



### ఎ.న్టి.పి.సి. యాజమాన్యం రామగుండం ప్రాంత అభివృద్ధికి సహకరించాలి ఎమ్మెల్యే మక్కన్ సింగ్

జ్యోతి నగర్ జులై 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ప్రధాన రాజీవ్ హైవే ను సంబంధిత అధికారులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మహారాజ్ ఠాగూర్ సోమవారం ఉదయం పరిశీలించారు. గత పాలకుల ప్రభుత్వంలో హెచ్ కె ఆర్ సంస్థ వారు ప్రజల ప్రయాణికుల ప్రాణాలను గాలి వదిలేసినట్లే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో వదిలేస్తే తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవడం జరుగుతు%శీ%దని వారికి పలు సూచనలు చేశారు బసంత్ నగర్ నుండి గంగానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు డివైడర్ మధ్యలో చెట్లు ఏర్పాటు చేయాలని సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా రాత్రిపూట వెలుగు ప్రసరించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోడ్డుపై పేరుకుపోతున్న చెత్తాచెదారం వల్ల ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లోకి దుమ్ముచేరి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మళ్లీ ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఉపేక్షించేది లేదని రోడ్డుపై జమ అవుతున్న చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలని రామగుండం పరిసర ప్రాంతాలను క్లీన్ రామగుండం గా ఉంచేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అలాగే ప్రమాదాలు జరిగే చోట హెూర్డింగులు ఏర్పాటు చేయాలని రాజీవ్ హైవేపై ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తీసుకు వెళ్లేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోడ్లపై వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పలు సందర్భాల్లో చెట్లు విరిగి పడుతున్న సమయంలో వెంటనే రూట్ ను క్లియర్ చేయాలని తద్వారా ప్రయాణికులకు ప్రయాణ వెసులుబాటు లభిస్తుందని అదేవిధంగా బసంత నగర్ నుండి గోదావరిఖని గంగానగర్ బ్రిడ్జి వరకు రోడ్లకు ఇరువైపులా వనమహెూత్సవములో భాగంగా మొక్కలు నాటి ప్రకృతి పచ్చదనానికి రమణీయతకు పాటుపడాలని ఈ సందర్భంగా హెచ్ కె ఆర్ రోడ్ వేస్ వారికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది. అలాగే ఎన్టిపిసి అధికారులతో మాట్లాడుతూ ఎన్టిపిసి జ్యోతిభవన్ నుండి ఎఫ్సిఐ గౌతమ్ నగర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి రోడ్ల కిరువైపులా చెట్లను పెంచాలని రామగుండం ప్రాంత అభివృద్ధికి ఎన్ టి పి స యాజమాన్యంతో పాటు ఎఫ్సిఐ సింగరేణి జెన్కో వారు పూర్తిస్థాయిలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్, మరియు సిబ్బంది ఎన్టిపిసి అధికారులతో పాటు విద్యుత్ సిబ్బంది సంబంధిత ఆయా విభాగాల అధికారులు మున్సిపల్ సిబ్బంది పోలీసు శాఖ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ప్రముఖ నాయకులు ఆయా విభాగాల అధ్యక్షులు తదితరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం..

ఖమ్మం/ తల్లాడ జూలై 8 (అక్షరంన్యూస్)

వైద్య వృత్తి అంటే ఎంతో గొప్పది అని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం తల్లాడ లో కాంగ్రెస్ నాయకుడు రాయల రాము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ వైద్యులతో బీపీ చెక్ అప్ చేయించుకొని కంటి పరిక్ష చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందించడమే తమ ధ్యేయమని, ప్రతి గ్రామంలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని, జిల్లా మంత్రుల సహాయంతో సత్తుపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, తల్లాడ పిహెచ్ ని అప్ గ్రేడ్ చేసి మరింత వైద్య సేవలు అందిస్తానని తెలిపారు .తల్లాడలో రాయల రాము ప్రజల కోసం వైద్య సేవలు అందించడం పెద్ద పెద్ద ఆస్పటల్ నూ పిలిపించి ఈ ప్రాంత ప్రజలకు ఉచిత సేవలు అందించడం అభినందనీయమని ,ఇదే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారి పరిధిలో చేతనైన అంతవరకు ప్రజలకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆమె కోరారు.

## మంచుమనోజ్ కుమార్తెకు నామకరణం

**దేవసేన శోభా ఎంఎం అని పేరు**




మంచు మనోజ్ దంపతులు వారి కుమార్తెకు పేరు పెట్టారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. ఏప్రిల్‌లో వీరికి పండంటి ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసిందే. ఈ పాపను తామంతా ముద్దుగా 'ఎంఎం పులి' అని పిలుచుకుంటున్నట్లు గతంలో మంచు లక్ష్మి చెప్పారు. తాజాగా ఆ పాపకు బారసాల చేశారు. ఈ ఫొటోలను మనోజ్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. కుమార్తెకు 'దేవసేన శోభా ఎంఎం' అని పేరు పెట్టినట్లు మనోజ్ తెలిపారు. 'శివుడి దయతో, మీ అందరి ప్రేమతో మా పాపకు ఈ పేరు పెట్టాం. మీ దీవెనలు కావాలి. శివ భక్తుడిగా.. సుబ్రహ్మణ్యస్వామి భార్య పేరు వచ్చేలా 'దేవసేన' అని పెట్టాం. మా అత్తగారు శోభా నాగిరెడ్డి పేరు వచ్చేలా 'శోభా' అని యాడ్ చేశాం' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా మంచు లక్ష్మికి మనోజ్ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మొదటినుంచి ఆమె ఎంతో సపోర్ట్‌గా నిలిచిందన్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను ఆయన అభిమానులతో పంచుకోగా అవి వైరల్ అయ్యాయి. అందులో మోహన్‌బాబు దంపతులతో పాటు మౌనిక రెడ్డి కుటుంబసభ్యులు ఉన్నారు. ఈ పోస్ట్‌కు పలువురు నెటిజన్లు స్పందిస్తూ అభినందనలు చెబుతున్నారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో గతేడాది మనోజ్ – మౌనికలు వివాహం చేసుకున్నారు. కొన్నాళ్లుగా నటనకు దూరంగా ఉన్న ఈ హీరో ప్రస్తుతం 'వాట్ ది ఫిష్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. నిహారిక కీలకపాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

## నన్ను దోషిగా పరిగణించడం తగదు

**మా కు లేఖ రాసిన నటిహేమ**



తనను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) నుంచి తొలగించడం అన్యాయమని నటి హేమ అన్నారు. తిరిగి సభ్యత్వం కల్పించాలని కోరారు. ఇటీవల బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో అసోసియేషన్ నుంచి హేమను సస్పెండ్ చేసినట్లు 'మా' ప్రకటించింది. ఈ అంశంపై తాజాగా ఆమె బహిరంగ లేఖ రాశారు. దాన్ని మా అధ్యక్షుడు మంచు విష్ణుకు అందజేశారు. తాను నిర్దోషినని పేర్కొన్నారు. 'మీడియా నాపై అనేక నిరాధారమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్‌లో నేను పరీక్షలు చేయించుకున్నా. వాటిలో నేను డ్రగ్స్ తీసుకోలేదని స్పష్టమైంది. త్వరలోనే పోలీసులు చేసిన పరీక్షల్లోనూ ఇవే రిజల్ట్స్ వస్తాయని నాకు నమ్మకం ఉంది. ఈలోపే నన్ను దోషిగా భావించి 'మా' సభ్యత్వం రద్దు చేయడం సరైంది కాదని భావిస్తున్నా. గత కొన్ని రోజులుగా నాపై జరుగుతోన్న ప్రచారం వల్ల నేను తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నా. ఈ పరిస్థితుల్లో నాకు 'మా' అండగా ఉండాలని కోరుకుంటున్నా. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నా. ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నా. ఇలాంటి ప్రచారం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటి నుంచి నన్ను రక్షించాల్సిన బాధ్యత 'మా'పై ఉంది. ఈ విషయాన్ని గమనించి నాపై సస్పెన్షన్ ఎత్తివేస్తారని ఆశిస్తున్నా' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

## కమల్ అంతటి నటుడిని చూడలేదు

**భారతీయుడు ప్రీ ఈవెంట్‌లో బ్రహ్మానందం**




'భారతీయుడు 2' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొనడం తన అదృష్టమని నటుడు బ్రహ్మానందం అన్నారు. కమల్ హసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'భారతీయుడు 2' జులై 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం మాట్లాడుతూ కమల్ హాసన్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. కమల్ హాసన్ వయసు ఎంతో నాకు తెలీదు. నేను చదువుకునే రోజుల నుంచి ఆయన్ని చూస్తూనే ఉన్నా. 'సాగర సగమం' చాలాసార్లు చూశాను. అందులో ఆయన నటించిన విధానం చూస్తే ఆశ్చర్యమేసింది. కమల్ హాసన్ శరీరంలోని ప్రతిభాగం పరిధిమేరకు నటిస్తుంది. అలా చేయగల ఏకైక నటుడు ప్రపంచంలో కమల్ హాసన్ మాత్రమే. ఆయన గొప్ప నటుడని ప్రతిఒక్కరూ అని తీరాలి. ఇండస్ట్రీలో ఉన్న నటులంతా కమల్‌హాసన్ చేసిన పాత్రల్లాంటివి ఒక్కసారైనా చేస్తే బాగుండు అనుకుంటారు. ఆయన మేకప్ వేసుకోవడం కోసం ఒక్కోసారి 7గంటల సమయం తీసుకుంటారు. తన జీవితాన్ని ఇండస్ట్రీకి అంతలా అంకితమిచ్చారు. ఎప్పుడూ మేకప్, యాక్టింగ్ ఈ రెండింటి గురించే ఆలోచిస్తారు. ఆయన చేయని పాత్రలు లేవు. ప్రతి పాత్రకు జీవం పోస్తారు. ముఖ్యంగా 'భారతీయుడు'లో ఆయన నటన అద్భుతం. భారతీయ సినీపరిశ్రమలో శంకర్ లాంటి ప్రతిభ ఉన్న దర్శకులు చాలా తక్కువ మంది ఉంటారు. ఈ చిత్రబృందంలోని వారితో నేను గతంలోనూ పని చేశానని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉంది. కానీ, కమల్ హాసన్‌తో కూడా కలిసి పనిచేశాను అని చెప్పడానికి గర్వంగా ఉంది

# చిత్రోదయం

## కల్కి రికార్డు కలెక్షన్లు

**900 కోట్లు దాటిన వసూళ్లు**

ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తూ కాసుల వర్షాన్ని కురిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో ఈ మూవీ రూ.900 కోట్లకు (గ్రాస్) పైగా వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇప్పుడు మరో అరుదైన మైలురాయికి చేరువలో ఉంది. ఇదే హవా కొనసాగితే ఒకట్రెండు రోజుల్లో రూ.1000 కోట్ల మార్కును అందుకోవడం ఇక లాంఛనమే. అప్పుడు ఈ ఘనత సాధించిన ఏడో భారతీయ చిత్రంగా 'కల్కి' నిలుస్తుంది. మరోవైపు హిందీ ప్రేక్షకులు 'కల్కి' మూవీకి ఫిదా అవుతున్నారు. ప్రభాస్, అమితాబ్ యాక్షన్ సీక్వెన్స్, నాగ్ అశ్విన్ టేకింగ్, విజువల్ ఎఫెక్ట్స్ తదితర సన్నివేశాలు అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలో బాలీవుడ్‌లో రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసిన మూవీగా 'కల్కి' నిలిచింది. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' తర్వాత హిందీలో రూ.200 కోట్లు వసూలు చేసిన మూవీ ఇదే కావడం గమనార్హం. ఇక ప్రభాస్ సినిమాల పరంగా చూస్తే ఇదే రెండో అత్యధిక గ్రాస్ వసూళ్లు సాధించిన చిత్రం. ఇక నార్త్ అమెరికాలో ఇప్పటివరకూ ఏ దక్షిణాది చిత్రమూ సాధించని అరుదైన ఫీట్‌ను కల్కి సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ 16 మిలియన్ డాలర్లు వసూలు చేసినట్లు ట్రేడింగ్ వర్గాలు అంచనా వేశాయి. అంతేకాదు, బుక్ మై షోలో కోటికి పైగా టికెట్ల విక్రయమైన చిత్రంగానూ రికార్డు సృష్టించింది. అలాగే, హైదరాబాద్‌లోని ఎంబిఎం సినిమాస్‌లో అతి తక్కువ సమయంలో రూ.3కోట్లు కలెక్ట్ చేసిన చిత్రంగా కల్కి నిలిచింది.




# క్రీడోదయం

## సెంచరీ చేసిన బ్యాట్ నాది కాదు




ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా ఆదివారం జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ సెంచరీ బాదిన సంగతి తెలిసిందే. 46 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సులతో సెంచరీ చేశాడు. అభిషేక్‌కు ఇది రెండో అంతర్జాతీయ మ్యాచ్ కాగా.. తొలి సెంచరీ బాదాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లో సెంచరీ అందుకున్న భారత ఆటగాడిగా అరుదైన రికార్డు సృష్టించాడు. అయితే ఈ మ్యాచ్‌లో వాడిన బ్యాట్ తనది కాదని అభిషేక్ చెప్పాడు. తాను తన స్నేహితుడు, టీమిండియా తాత్కాలిక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాట్‌తో ఆడానని తెలిపాడు. సెంచరీ చేసిన అభిషేక్ శర్మకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శుభ్‌మన్ గిల్‌తో తనకున్న అనుబంధాన్ని అభిషేక్ గుర్తుచేసుకున్నాడు. 'అండర్ 12 నుంచి గిల్, నేను కలిసి ఆడుతున్నాం. నా కంటే ముందే గిల్ జట్టులోకి వచ్చాడు. నేను భారత జట్టుకు ఎంపికైనప్పుడు ఫస్ట్ కాల్ అతడి నుంచే వచ్చింది. చాలా సంతోషించాడు. ఈ మ్యాచ్‌లో నేను గిల్ బ్యాట్‌తోనే ఆడాను. ఆ బ్యాట్‌కు, గిల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ఒత్తిడి ఉన్న మ్యాచ్‌లలో నేను గిల్ బ్యాట్‌తోనే అడుగుతా. అండర్ 12 రోజుల నుంచి ఇది కొనసాగుతోంది. ఐపీఎల్‌లో కూడా అతడి బ్యాట్‌తో ఆడాను' అభిషేక్ తెలిపాడు. 'నేను రాణించడానికి కారణం యువరాజ్ సింగ్. యువీ పాజీ నాకు చాలా అండగా నిలుస్తాడు. నన్ను నేను సిక్సర్ కింగ్ లేదా మరోవిధంగా అస్సలు ఊహించుకోను. లాఫ్టెడ్ షాట్స్ ఆడటానికి అనుమతించిన మా నాన్నకు థాంక్స్. సాధారణంగా యువ ఆటగాళ్లు ఈ షాట్లు ఆడటానికి కోచ్‌లు అనుమతించరు. మా నాన్న ఎప్పుడూ ఒక విషయం చెప్పేవారు. నువ్వు లాఫ్టెడ్ షాట్ ఆడితే.. బంతి మైదానం బయట ఉండాలనే వారు. ఈ మ్యాచ్‌లో నా ప్రణాళికలు అన్ని వర్కౌట్ అయ్యాయి. మొదటి కొన్ని బంతుల్లో ఫోర్లు లేదా సిక్స్‌లు బాదితే.. అది నా రోజు అని నమ్ముతాను' అని అభిషేక్ శర్మ చెప్పాడు.

## ఒక్కో ఆటగాడికి రూ.5 కోట్లు




వెస్టిండీస్ గడ్డపై టీ20 ప్రపంచకప్ 2024 ట్రోఫీ గెలిచిన భారత జట్టుకు రూ.125 కోట్ల నగదు బహుమతిని బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన చెక్కును గత గురువారం (జూన్ 4) వాంఖడే స్టేడియంలో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో టీమిండియాకు బీసీసీఐ అందజేసింది. పొట్టి ప్రపంచకప్‌లో పాల్గొనేందుకు ఆటగాళ్లతో పాటు రిజర్వ్ ప్లేయర్స్, కోచింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది కలిపి మొత్తం 42 మంది అమెరికా, వెస్టిండీస్ వెళ్లగా.. ఎవరికి ఎంత దక్కుందని అందరి మదిలో ఉంది. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చింది. భారత జట్టులోని 15 మంది ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు దక్కనుంది. టీ20 ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడని ప్లేయర్స్ కూడా రూ.5 కోట్లు అందుకుంటారు. ప్రపంచకప్‌లో ఆడని సంజూ శాంసన్, యుజ్వేంద్ర చహల్, యశస్వి జైస్వాల్‌లకు కూడా రూ.5 కోట్లు దక్కనున్నాయి. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా రూ.5 కోట్లు అందుకోనున్నారు. బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రేలకు తలో రూ.2.5 కోట్లు దక్కనున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో సహా సెలక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కొక్కరు రూ.కోటి అందుకోనున్నారు. సహాయక సిబ్బందిలో ఉన్న ఒక్కొక్కరు రూ.2 కోట్లు అందుకుంటారు. సహాయక సిబ్బందిలో ముగ్గురు ఫిజియోథెరపిస్ట్‌లు, ముగ్గురు త్రోడౌన్ స్పెషలిస్టులు, ఇద్దరు మసాజర్‌లు, స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్ ఉన్నారు. ఇక టీ20 ప్రపంచకప్‌కు రిజర్వ్ ఆటగాళ్లుగా ఎంపికైన ఒక్కొక్కరు రూ.కోటి అందుకోనున్నారు.

# 'వీరన్న' విధేయతకే పట్టం..



**- ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పొదెం**
**- పభుత్వం ఉత్తర్వులు విడుదల**
**- విలువలు కల్గిన నేతగా వీరయ్యకు మంచి పేరు**
**- వీరయ్యకు సముచిత స్థానంతో జిల్లా కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జులై 8 /అక్షరం న్యూస్ :** విధేయతకే కాంగ్రెస్ పట్టం కట్టింది. విలువల వీరన్నను కాంగ్రెస్ గుర్తించింది. ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ గా వీరన్నను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తగా, కష్టకాలంలో కాంగ్రెస్ అండగా ఉండటమే కాక, కోట్లాది రూపాయల ఆఫర్లను తృణపాయంగా విడిచి ఆదర్శ రాజకీయ నేతగా ఉన్న వీరన్నకు మంచి గుర్తింపు లభించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసి వీరయ్య స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలైనప్పటికీ వీరయ్య సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించటం గమనార్హం.

**పొదెం వీరయ్య కుటుంబ నేపథ్యం..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మంగపేట మండలం, తొండియా లక్ష్మీపురం గ్రామం వీరయ్యది. 1966 జనవరి 2వ తేదీన సమ్మయ్య, రాధాబాయి దంపతులకు జన్మించారు. సతీమణి పద్మ.ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వీరయ్య ఎంఏ పట్టా పుచ్చుకున్నారు.

**మూడుసార్లు ఎమ్మెల్యేగా ...**

పొదెం వీరయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ పార్టీ తరపున ములుగు ఎమ్మెల్యేగా పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అజ్మీర చందూలాల్ పై 14,55 ఓట్ల మెజార్టీతో గెలుపొంది 11 వ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వీరయ్య తొలిసారిగా అడుగు పెట్టారు. 2004లో ములుగు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి సీతక్క పై 14,594 ఓట్ల మెజార్టీతో వీరయ్య గెలుపొందారు. 2018 భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగి టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుపై 11,785 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2023 భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో వీరయ్య ఓటమి చెందారు.

**కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు...**

ఆది నుంచి వీరయ్య కాంగ్రెస్ కు వీర విధేయుడుగా ఉంటూ వచ్చారు. కాంగ్రెస్ అధిష్టానం వీరయ్య పై నమ్మకంతో పలు పదవులను అప్పజెప్పింది. ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులుగా, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా వీరయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈసారి భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య ఓటమిపాలైనప్పటికీ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ, అనంతరం జరిగిన ఎంపీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులకు భారీ మెజార్టీ రావటంలో వీరయ్య క్రియాశీలక పాత్ర పోషించారు. తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ...కాంగ్రెస్ శ్రేణుల్లో వీరయ్య జోష్ నింపుతున్నారు. వివాదరహితుడుగా,కాంగ్రెస్ కు వీర విధేయుడుగా ఉన్న పొదెం నాయకత్వముపై కార్యకర్తల్లో వీరయ్య చక్కని స్థానాన్ని పొందారు.

**విలువల వీరన్నగా పేరు....**

పొదెం వీరయ్యకు విలువల వీరన్న గా మంచి పేరు ఉంది. భద్రాచలం ఎమ్మెల్యేగా వీరయ్య పనిచేస్తున్న సందర్భంలో... రాష్ట్రంలో దాదాపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు టిఆర్ఎస్ వలవేసి తమ పార్టీలోకి లాక్కోవడం జరిగింది. ఆనాడు కాంగ్రెస్ లో కేవలం నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే మిగలగా, అందులో వీరయ్య ఒకరు కావడం గమనార్హం. టిఆర్ఎస్ లోకి వీరయ్య వస్తే కోట్లాది రూపాయలు, మంత్రి పదవి సైతం ఇస్తానని టిఆర్ఎస్ ఆఫర్లపై ఆఫర్లు ఇచ్చినప్పటికీ.. మూడు రంగుల కాంగ్రెస్ జెండాని విడవక కాంగ్రెస్ వీర విధేయుడుగా నిలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య గెలవాల్సి ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో జరిగిన కుట్రలు కుతంత్రాలతో వీరయ్య ఓటమి పాలు కాక తప్పలేదు. అయినప్పటికీ వీరయ్య పై ఏజెన్సీ ప్రజల్లో ఉన్న అభిమానం చెక్కుచెదరలేదు.

# తరతరాలుగా సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**- ఐటీడీఏ పీవో కి వినతి పత్రం సమర్పించిన టిఏజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 8/ అక్షరం న్యూస్ :** భద్రాచలం ఐటిడిఏ లో తిమ్మంపేట మంగళ గుట్ట 200 ఆదివాసి కుటుంబంలకు పొడుపట్టాలి ఇవ్వాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య ఐ టి డి ఏ. పి ఓ తో మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్వే చేసి పట్టాలిస్తామని కొంతమందికే ఇచ్చారని మరియు ములకలపల్లి మండలం, తిమ్మంపేట. మంగళ గుట్ట గ్రామాలకు చెందిన 200 ఆదివాసి కుటుంబాలు గత 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా పిఓ కి గుర్తు చేశారు, అదేవిధంగా పట్టాలిచ్చి ఆ రైతు బంధు వర్తింపు చేయాలని, త్రీ ఫేస్ కరెంటు ఇచ్చి వ్యవసాయ బోర్లు, సోలార్లు, మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, అదేవిధంగా పోడు పట్టాలకు రుణాలు ఇవ్వాలని సంబంధిత బ్యాంకు మేనేజర్ల దృష్టికి తీసుకొని వెళ్లాలని ఈ సందర్భంగా పిఓ కి విన్నవించారు, ఇంకా ములకలపల్లి మండలంలో అనేక గ్రామాలలో ఫారెస్ట్ అధికారులు పోడు సాగుదారులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని సంవత్సరాలు



తరబడిగా సాగు చేస్తున్న పోడు పట్టాలు వచ్చినప్పటికీ టాక్టర్లతో దున్నవద్దని బెదిరిస్తున్నారని వారి పైన తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గౌరి నాగేశ్వరరావు, నవీన్, నాగేశ్వరరావు, సుధాకర్, భద్రం, సాయిరాం , నాగేంద్రబాబు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు విధులను బహిష్కరించిన భద్రాచలం బార్ అసోసియేషన్ అడ్వకేట్స్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 8 /అక్షరం న్యూస్ :** సోమవారం స్థానిక భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు న్యాయవాదులు భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది కృష్ణ ప్రసాద్ పై కేసు నమోదు చేసి అతనిని భౌతికంగా దాడి చేసి గాయ పరిచి,చేతులకు సంకెళ్లు వేసి,పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి న్యాయవాది పరువుకు, హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన తీరుపై సంభందిత పోలీసులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా న్యాయవాదులు అందరూ కోర్టు విధులను బహిష్కరించి, నినాదాలతో నిరసన తెలుపుతూ,ముక్తకంఠంతో ఖండించినారు. ఇట్టి విషయమై న్యాయవాదులు అందరూ కలిసి దాడి చేసిన ఘటనపై హైకోర్టు మరియు తెలంగాణ బార్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేసి కారకుల పై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని, ఏ న్యాయవాదిపై అయినా మున్ముందు ఇలాంటి ఘటనలకు పాల్పడితే న్యాయవాదములు ఐక్యమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు టీ చైతన్య, ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులు ఎంవి రమణ, జాయింట్ సెక్రటరీ విద్యాధరి, ట్రెజరర్ బండారు రమేష్ బాబు, లైబ్రరీ సెక్రెటరీ పేరాల వెంకటేశ్వర్లు, మరియు కార్యవర్గ సభ్యులు ఎం వి ప్రసాద్ రావు, పర్శిక సోమరాజు, కాపుల ప్రకాశరావు, పామర్తి తిరుమలరావు, కొలిచలం నవీన్ కుమార్ మరియు సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్,రావి రామ్మోహన రావు, రేపూరి



జయరాజు, శ్రీమన్నారాయణ, ఆవులూరి సత్యనారాయణ, పేరాల నాగరాజు, దన్నాన రాము,బండారు అరుణ్ చంద్, పడిసిరి శ్రీనివాసరావు, పాయం రవివర్మ, భాస్కర్ రావు, మల్లేష్, పులుసు తరుణి, కొండపల్లి మహేశ్వర రావు, యు గౌతమ్ కుమార్, సాధన పల్లి సతీష్, వర్ధన్,అరుణ శ్రీ,సంధ్య, భరణి కార్తీక్,కొర్సా నరేష్, ప్రవీణ్ కుమార్, సురేష్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# నిరుపేదల అంత్య క్రియలకు ఆర్థిక సహాయం అందిస్తున్న రామకృష్ణ సేవా సమితి

**-గత కొన్ని సంవత్సరాలనుండి ఆర్థిక సహాయం అందిస్తున్న చొప్పదండి రామకృష్ణ సేవా సమితి,**
**- సేవా సమితి ద్వారా దాతల ద్వారా కూడా ఆర్థిక సహాయం**
**-మానవసేవే మాధవసేవ మాధవ సేవగా సర్వ ప్రాణిసేవ**

**చొప్పదండి/ కరీంనగర్,జులై 08 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని రామకృష్ణ సేవా సమితి వారు గత వారం రోజుల్లో చనిపోయిన నిరుపేద వారి అంత్య క్రియలకు, ఇతరత్రా అవసరాలకి ఆర్థిక సహాయం అందచేశారు. చొప్పదండి పట్టణానికి చెందిన జులై ఒకటవ తేదీన వడ్డేపల్లి కృష్ణ 46 సంవత్సరాల యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు ఆర్థిక సాయం, 2000 రూపాయల నిత్యవసర సరుకులు అందించారు. జులై మూడవ తేదీ బుధవారం రోజున చొప్పదండి పట్టణానికి చెందిన దినసరి కూలి కూచి శంకరయ్య(67సం.లు) అంత్యక్రియలకు 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందచేశారు.అదేవిధంగా జులై ఏడవ తేదీ ఆదివారం రోజున చొప్పదండి పట్టణ తొగురు మామిడి కుంట లో నివాసం ఉంటున్న కొమ్మ మల్లమ్మ( 78సం.ల ) వృద్ధ మహిళ అంత్యక్రియలకు వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు అందించారు.అంత్యక్రియల ఆర్థిక సహాయాన్ని అందించడంలో భాగంగ రామకృష్ణ సేవా సమితి చొప్పదండి అధ్యక్షులు కొక్కుల కనకయ్య ,కార్యదర్శి సిరిపురం గంగారాం ,సభ్యులు దూస రామస్వామి , గుండేటి చిరంజీవి, వల్లాల జగన్ ,తాళ్లపెల్లి గంగయ్య లు పాల్గొన్నారు. భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస గారి దివ్య ఆశీస్సులతో స్వామి వివేకానంద బోధనలు, రచనల ప్రేరణతో రామకృష్ణ సేవాసమితి చొప్పదండి



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుపేదల అంతిమ సంస్కారాల ఆర్థిక సహాయార్థం ఇప్పటివరకు సేవాసమితి సభ్యులు, దాతల ద్వారా 150 పైన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఈ సహాయం కి సహృదయులైన దాతలు సాంబారి శ్రీనివాస్ 1000 రూపాయలు, అనుమండ్ల రామచంద్రం 1000 రూపాయలు, కట్ట చిరంజీవాచారి 1000 రూపాయలు, ఎలిగేటి తిరుపతి గారు1000 రూపాయలు, సింహాచలం హరికృష్ణ 2000 రూపాయలు,తాళ్లపల్లి గంగయ్య గారు రూ.1000, తాటిపల్లి సందీప్ రూ.1000 సింహాచలం ప్రభాకరాచార్య గారు1000 రూపాయలు,బొద్దుల గంగయ్య రూ.1000, బొల్లం ప్రవీణ్ 1000 రూపాయలు రోడ్డవేని శ్రీనివాస్ 2000 రూపాయలు, నలుమాచు రఘు కుమార్ 500రూపాయలు, సేవాసమితి సభ్యులు కొక్కుల కనకయ్య 1000 రూపాయలు, ఉడుత శంకరార్య 1000 రూపాయలు, కొల్లూరి ఆనందం గారు 1000 రూపాయలు, సిరిపురం గంగారాం 1000 రూపాయలు, వల్లాల జగన్ 1000 రూపాయలు, దూస రామస్వామి 500 రూపాయలు, గుండేటి చిరంజీవి 500 రూపాయలు, దాతలు, సభ్యుల ద్వారా అందిన నగదు మొత్తం రూపాయలు 19500 రూపాయలు,దాతలకు అందించినవి 17,000 రూపాయలు, నిలువ వున్న నగదు 2500 రూపాయలు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 75వ జయంతి

**- ఘన నివాళులు అర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 8/ అక్షరం న్యూస్ :** డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు పాత మార్కెట్ నందు డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, ఎండి నవాబ్, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, చుక్క సుధాకర్, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, తాళ్ళ రవి కుమార్, బొలిశెట్టి రంగారావు, చింతాడి రామకృష్ణ, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, బండారు నాగేశ్వరరావు, హనుమంతరావు, ఓగ్గె రమణ, సీతా, యూత్ నాయకులు గాడి విజయ్,మాచినేని భాను , పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# పదోన్నతి పై పర్ణశాల పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు ఏజే ప్రభాకర్‌కి ఘనంగా సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 8 /అక్షరం న్యూస్ :** పేరుకి తగ్గట్టే ఆయన నిజంగా వెలుగులు చిమ్మే ప్రభాకరుడే. ఎక్కడ పని చేసినా తనదైన ముద్రను వేసి అక్కడి విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసి, గ్రామస్థుల ప్రేమాభినన్నాన్ని చూరగొన్నారు. పదోన్నతిపై పై మరో పాఠశాలకు వెళ్ళిన ఆయనకు అచ్యుతాపురం గ్రామ ప్రజలు ఎంతో ఘనంగా సన్మానించి, సాదర వీడ్కోలు పలికారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామం లోని ఉద్యోగస్తులు అందారు పెద్ద ఎత్తున గ్రామ శివారు నుండి బాజా భజంత్రీలతో, బాణాసంచా దమదమలతో..... పల్లకి లాంటి కారు పై పూల వర్షం కురిపిస్తూ.. సన్మాన వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమము లో పలువురు వక్తలు ప్రభాకర్ సేవాలను ఎంతగానో కొనియాడారు. గ్రామానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని, పాఠశాల అభివృద్ధిలో, గ్రామ అభివృద్ధిలో ప్రభాకర్ గారి కృషి ఎంతో అమోఘం అని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఎస్ సమ్మయ్య దుమ్ముగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏవి రామారావు, ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నాగమణి, ఎంపీపీ రేసు లక్ష్మీ , అచ్చుతాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మేరీ కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమాలన్నింటినీ ఆధ్యాంతం ముందుండి నడిపిన గ్రామ పెద్దలు తెల్లం ధర్మయ్య , సోయం కామరాజు, సొందె మల్లూరు యూత్ కమిటీ సభ్యులు సోయం నరసింహారావు, ఎంప్లాయిస్ కమిటీ సభ్యులు సోయ%శీ% కృష్ణ, మాజి సర్పంచ్ కృష్ణవేణి, ఉపసర్పంచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేక దృష్టి : కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేకంగా దృష్టి సారించామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం ఉదయం జవాన్లతో వర్షాకాలం నేపథ్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జవాన్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్ పనులు సరిగ్గా చేయాలన్నారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అన్ని డివిజన్‌లలో వర్షం కారణంగా నిలిచిన నీరు తొలగించి, బ్లీచింగ్ చల్లడం, దోమల లార్వా పెరగకుండా రసాయనాలు స్ప్రే చేయాలని వారిని ఆదేశించారు. కొత్త మున్సిపల్ ఆఫీస్ రోడ్ పై జరుగు స్వీపింగ్ పనులను 09, 18 డివిజన్‌లలో డోర్ టు డోర్ చెత్త సేకరణను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు సురేష్, మల్లేష్, యాదగిరి, వెంకటేష్, లక్ష్మీ నారాయణ, సుభాష్, శ్రీధర్, కృష్ణ, రామాంజులు, మిర్జా తౌఫీక్, జగన్, రాము స్వీపర్లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచాలి




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం కార్పోరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు సీజనల్ వ్యాధులపై ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియాపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ.. విష జ్వరాలకు దోమలు వాహకాలుగా ఉంటాయని దోమలు పెరగకుండా మునిసిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తగు జాగ్రత్తలు వహించాలని, ప్రజలు చెత్తను రోడ్లపై పడవేయకుండా ఆటోలకు ఇవ్వాలని, రోడ్లపై వేయడం వల్ల అంటు వ్యాదులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలా చేయొద్దని ప్రజలను కోరారు. సీజనల్ వ్యాధులపై ప్రతీ డివిజన్లో అవగాహన కార్యక్రమాలు కల్పించి ప్రజలకు చైతన్యం కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి. శరత్ చంద్ర, మెడికల్ ఆఫీసర్ డా.పద్మ, ఎస్‌యూఓ శ్రీనివాస్, సిహెచ్‌ఓ విమల, డా.షర్ఫుద్ధిన్, ఆర్‌ఓ, ఆర్ ఐలు, శానిటరీ ఇన్స్పెక్టర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, ఏఎన్ ఎంలు, శానిటరీ జవాన్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో డ్రైనేజీ వ్యవస్థ పటిష్టకు కృషి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 14 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మేయర్ లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్లో అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆసియా ఖాజా, టింకు రెడ్డి, ఎ బ్లాక్ ప్రెసిడెంట్ డప్పు నవీన్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన.. జేఏసీ యూనియన్ నాయకులు





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 8 /అక్షరం న్యూస్ :** డివిజన్ కు విచ్చేసిన, గౌరవ ఎన్పీడీసీఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ని, జేఏసీ యూనియన్ నాయకులు కలసి, విద్యుత్ కార్మికుల సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విద్యుత్ కార్మికుల అన్ని సమస్యల మీద, టి ఎస్ యు ఈ - సిఐటియు జిల్లా కార్యదర్శి బొల్లి వెంకట రాజు గారు క్లుప్తంగా మాట్లాడి వారికి వివరించండి జరిగింది. చైర్మన్ గారు విద్యుత్ కార్మికులు సమస్యల పట్ల చాలా సానుకూలంగా స్పందించారు. కొత్త జేఎల్ఎం రిక్రూట్మెంట్ , ప్రమోషన్స్బదిలీలు , బిల్ కలెక్టర్స్, మీటర్ రీడింగ్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడానికి సానుకూలంగా స్పందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో వర్షాలు గాలి దుమారాలు బ్రేక్డౌన్స్ ఎక్కువ గా ఉంటాయి కాబట్టి కొత్త ఫోస్టుల ఎక్కువ ఇవ్వాలని అడగడం జరిగింది ,సబ్స్టేషన్లో నలుగురు ఆపరేటర్లు ఇద్దరు వాచ్మెన్ ఉండాలని అడగడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు కొలగాని రమేష్, ఐ ఎన్ టి యు సి నాయకులు భూక్యా రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి లైన్‌మెన్‌పై దాడి

**- నార్సింగి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** జలమండలి లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ అనే వ్యక్తిపై నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ అనుచరులు దాడి చేసిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోకాపేట్ ప్రాంతానికి చెందిన పెసరి శ్రీధర్ మణికొండ డివిజన్ జీపీఈ వాటర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కోకాపేట్ అక్షయ పాత్ర సమీపంలో ఉదయం వాటర్ వాల్స్ ఓపెన్ చేసి కోకాపేట్ సర్కిల్ వద్దకి వాటర్ ఓపెన్ చేసేందుకు వెళ్తున్న సమయంలో 5వ వార్డు కౌన్సిలర్ శివారెడ్డి అనుచరులు అక్కడకు చేరుకోని రాజీవ్‌గహకల్పకు వాటర్ ఎందుకు సప్లై చేయడం లేదని అతడిని అడ్డగించాడు. ఆ ఏరియా తనకు రాదని సుధాకర్ అనే లైన్‌మెన్ సప్లై చేస్తాడని చెప్పిన వినకుండా అతడిపై శివారెడ్డి అనుచరులు బలవంతంగా వారి వాహనం లో ఎక్కించేందుకు ప్రయత్నించాడు. శ్రీధర్ వాహనం ఎక్కకపోవడంతో చెంపపై కోట్టాడు. 10 మంది బైక్‌లపై వచ్చి శ్రీధర్‌పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారన్నారు. ఈ సంఘటనలో శ్రీధర్ తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** అక్రమ నిర్మాణాలను గండిపేట మండలంలో సహించేది లేదని గండిపేట్ మండల తహశీల్దార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు అక్రమ నిర్మాణాల పై కొరడా ఝులుపించారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జాకోరులు కబ్జా చేశారు. ఆక్రమించిన నిర్మాణాలపై అధికారులు కూల్చేశారు. వివరాల ప్రకారం.. హిమాయత్ సాగర్ సర్వే నెంబర్ 37 లో గల 1200 గజాల స్థలంతో పాటు కిస్మత్ పూర్ సర్వే నెంబర్ 132 లో వెలసిన అక్రమ నిర్మాణాలను గండిపేట్ తహశీల్దార్ ఆధ్వర్యంలో నేలమట్టం చేశారు. ఈ మేరకు తెల్లవారుజామున జేసీబీల సహాయంతో నిర్మాణాలను రెవెన్యూ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అడ్డగోలుగా అనుమతులు లేకుండా నిర్మించే నిర్మాణాలపై కొరడా ఝులుపిస్తామన్నారు. ఈ మేరకు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైఎస్‌కు నివాళులర్పించిన వట్టినాగుల పల్లి గ్రామస్తులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** దివంగత మాజీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమని వట్టినాగులపల్లి నాయకులు చుక్కగారి అనంతరెడ్డి అన్నారు. సోమవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా వట్టినాగులపల్లి నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నాడు కాంగ్రెస్ పార్టీని రెండు సార్లు ఒంటి చేత్తో అధికారంలోకి తెచ్చిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుక్కయ్యగారి అనంతరెడ్డి, మేకల ముత్యంరెడ్డి, మక్త గణేష్ సింగ్, శశిపాల్ సింగ్, చుక్కయ్య గారి రాఘవరెడ్డి, తారా సింగ్, కొండే సాయిల్ యాదవ్, చిగురు బాలరాజ్ ముదిరాజ్, పరమాల మలేష్ యాదవ్, కుమ్మరి చంద్రయ్య, మాణిక్యం యాదవ్, లక్ష్మణ్ రెడ్డి, కుమ్మరి శేఖర్, అరుణ్ ముదిరాజ్, సాయి ముదిరాజ్, మంగలి యాదగిరి, బాపన్ సాయి తివారీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతలు మొక్కలు నాటాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతలుగా భావించి మొక్కలు నాటాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డులో అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సర్కిల్ కొత్త రోడ్డు వద్ద ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన పరిసరాలు, మన పర్యావరణం మన చేతుల్లో ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, డిఈ దివ్య జ్యోతి, కౌన్సిలర్లు సంగం శ్వేతా కిరణ్, శైలజ, కావ్య, నవీన్, గండిపేట్ మైనార్టీ అధ్యక్షుడు బషీర్, మహిళ విభాగం అధ్యక్షురాలు పట్లోల రూపా రెడ్డి, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### వరదల సమయంలో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా

# ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**- టీజి ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్ణాటీ వరుణ్ రెడ్డి .**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 8/ అక్షరం న్యూస్ :** విస్టా కాంప్లెక్స్ ను దగ్గర పరిస్థితులను పరిశీలించి సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన టీజి ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్ణాటీ వరుణ్ రెడ్డి . రాబోయే వర్షాకాలంలో విద్యుత్ సమస్యలను ఎలా అధిగమించాలి, అందుకు చేపట్టవలసిన చర్యలపై ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి సోమవారం భద్రాచలం డివిజన్ విద్యుత్ సంస్థ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గోదావరి వరద నీరు ఆగే భద్రాచల దేవాలయ ప్రాంగణంలోని విస్తా కాంప్లెక్స్ వద్ద పరిస్థితులను స్వయంగా పరిశీలించి. అనంతర%శీ% భద్రాచలం డిఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి విపత్తు ఎదురైన విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. రాత్రింబవళు అధికారులు అప్రమత్తంగా ఉంటూ భద్రాచలం వచ్చే పర్యాటకులకు, విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ లను, విద్యుత్ పోల్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గోదావరి పరివాహ ప్రాంతాల్లోని గ్రామాలు చీకటిలో లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని పర్ణశాల విద్యుత్ సబ్ స్టేషన్ ను పరిశీలించారు. వరదలకు ముంపుకు గురైయ్యే పర్ణశాల సబ్ స్టేషన్ ను అక్కడి నుంచి షిఫ్ట్ చేసి వరద ముంపు లేని ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు. ఇప్పటికే రెవిన్యూ అధికారులు ఇందుకోసం ప్రత్యేక స్థలం చూపించినందున అక్కడికి మార్చాలని ఆయన అధికారులను ఆదేశించారు. 24 గంటలు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత ఏడాది వరదల సమయంలో తీసుకున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంఎండికి వివరించారు. సీఎం డి భద్రాచలం వచ్చిన సందర్భంగా వన మహోత్సవ%శీ%లో భాగంగా భద్రాచలం ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బీకామ్ సింగ్, డిఈలు జీవన్ కుమార్, నందయ్య, ఏడీఈలు,ఏఈలు, భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల తాసిల్దార్లు పాల్గొన్నారు.

## నివాసాల మధ్యలో శ్మశానవాటిక ఏర్పాటును నిలిపి వేయాలి

**- తమ నివాసాల మధ్యలో నుండి స్మశానవాటికను వేరొక చోటికి తరలించాలని ఎమ్మెల్యే నివాసం ముందు నిరసన వ్యక్తం చేసిన విగ్నేశ్వర కాలనీ వాసులు**

**- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసిన విఘ్నేశ్వర కాలనీ వాసులు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగారు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీలో ఏర్పాటు చేస్తున్న క్రిస్టియన్ శ్మశానవాటిక పనులను నిలిపి వేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్నేశ్వర కాలనీలో పలు ప్రాంతాల నుండి కోట్లాది రూపాయలను వేచించి ప్రశాంతంగా జీవించాలని నివాసాలను కొనుగోలు చేశామని అన్నారు. తమ కాలనీకి అనుకొని ప్రభుత్వ స్థలం ఉండడం వలన అక్కడ క్రిస్టియన్స్ స్మశాన వాటికకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. ఈ స్మశాన వాటిక పనులను ప్రారంభించడానికి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. తమ ప్రాంతంలో స్మశాన వాటిక పనులను చేపడితే తమ నివాసాల మధ్యలో నుండి అంతిమ సంస్కారాలు నిర్వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎంతో కష్టపడి ఈ ప్రాంతంలో కోట్లాది రూపాయలు వేచించి నివాసాలను కొనుగోలు చేస్తే తమ ప్రాంతంలో స్మశాన వాటికను ఏర్పాటు చేస్తే చాలా ఇబ్బందిగా ఉంటుందని దయచేసి తమ ప్రాంతం లో స్మశాన వాటిక పనులను నిలిపివేయలని అదే ప్రాంతంలో అందరికీ ఉపయోగకరంగా ఉండే పార్క్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తామంతా ఎమ్మెల్యే నివాసం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ విజ్ఞేశ్వర కాలనీ సందర్శించి సమస్యను తెలుసుకొని స్మశాన వాటికను వేరే చోటికి మార్చే ప్రయత్నం చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర కార్యవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సత్యం సుందర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ






**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 08/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం దర్గా ఖలీజ్ ఖాన్, హైదర్షాకోట్ గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల్లో సత్యం సుందర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్లు, నోట్ బుక్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అస్లాం, టింకు రెడ్డి, నాయకులు సంగారెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ తేదీన తల్లాడలో పీర్లచావడి దర్గా ప్రారంభం..

**- నూతన హంగులతో కళకళలాడుతున్న దర్గా..**

**- ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభం..**



**ఖమ్మం/ తల్లాడ జూలై 8( అక్షరంన్యూస్):** వందేళ్ళకు పైగా ఘన చరిత్ర కలిగిన పూర్వం నుంచి కొనసాగుతున్న ముస్లిం సోదరుల పీర్లచావడి దర్గా ప్రారంభానికి సిద్ధమైంది. తల్లాడ లో పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఎన్నో సంవత్సరాలుగా పండుగ కొనసాగుతుంది. ఈనెల తొమ్మిదవ తేదీన దర్గా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏటా ముస్లిం సోదరులు పీర్ల పండుగను ఎంతో కన్నుల పండుగగా, వైభవంగా జరుపుకుంటారు. పదిరోజులు పాటు డప్పు వాయిద్యాలు, మేళ్ల తాళాలు, కోలాటం నృత్యాలతో, పాటలతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పీర్ల పండుగ సమయంలో దర్గా ఎదురుగా హోమగుండం నిత్యం వెలుగుతూనే ఉంటుంది. భారీగా వర్షాలు కురుస్తున్నప్పటికీ ఆ హోమగుండం వెలుగుతుండటంతో ముస్లిం సోదరులు దాన్ని నమ్మకంగా భావించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు హోమగుండం చుట్టూ నృత్యాలు చేస్తారు. అదేవిధంగా సంతానం లేని దంపతులకు ఈ స్వామివార్లకు పూజలు చేస్తే సంతానం కలుగుతుందనే నమ్మకం, విశ్వాసం ఉండటంతో సంతానం లేని వారు ప్రతి సంవత్సరం వచ్చి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ సందర్భంగా హస్సేన్, హుస్సేన్ స్వాములకు మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందటం ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తుంది. ఇటీవల కాలంలో తల్లాడ లో ఈ పీర్లచావిడిని నూతన హంగులతో దేవాలయం నిర్మించడం జరిగింది. తల్లాడతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు. అదేవిధంగా అదే రోజు భారీగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు హాజరు కావాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## డి.సి.హెచ్.ఎస్‌పై చర్యలు తీసుకోండి

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు...**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై9/అక్షరం న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా అక్రమ పద్ధతిలో భాద్యతలు చేపట్టి అనేక అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్(డి.సి.హెచ్.ఎస్) గుగులోతు రవిబాబులను భాద్యతల నుండి తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు సోమవారం గ్రీవెన్స్ డే సంధర్బంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డి.సీ.హెచ్.ఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రవిబాబు భాద్యతలు చేపట్టిన తర్వాత ఇల్లందు, చర్ల, మణుగూరు,అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో లక్షల రూపాయల పనులకు టెండర్ ప్రక్రియ చేపట్టకుండా పనులు కేటాయించారని అదేవిధంగా ఇల్లందు సీ.హెచ్.సీ లో ఏ విధమైన నిభందనలు పాటించకుండా పనిముట్లను,సామాగ్రిని కొనుగులు చేశారని,ఇల్లందు సీ.హెచ్.సీ లో సివిల్ పనులను సైతం టెండర్ ప్రక్రియ చేపట్టకుండానే కేటాయించారని ఆరోపించారు. రవిబాబు భాద్యతలు చేపట్టిన తర్వాత జరిగిన కాంట్రాక్ట్ పనులు,నిభందలకు విరుద్ధంగా చేపట్టిన నియామకాలు, డిప్యూటేషన్లు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,మురళి,రాజీవ్,మంగయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609